Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 222 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, బుధవారం 10-09-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

## త్రిబుల్ ఆర్ కోసం భగ్గుమన్న

# మూడు గ్రామాల ప్రజలు

- త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని మూడు గ్రామాల రైతుల నిరసన
- - ప్రభుత్వం స్పందించకుంటే దేనికైనా సిద్ధం అంటున్న రైతాంగం
- - చిన్న సన్న కారు రైతుల పొలాల నుంచి ట్రిపుల్ ఆర్ రోడ్డు తీసుకెళ్తే మా పరిస్థితి ఏంటి అని మంగళవారం శివన్న గూడెం గ్రామంలో నిరసన చేపట్టారు.

**సత్యమేవ జయతే -కొండాపూర్**

రీజినల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ తక్షణమే రద్దు చేయాలని సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గంగారం శివన్నగూడ గ్రామ ప్రజలు మరియు వికారాబాద్ జిల్లా దేవరంపల్లి గ్రామ ప్రజలు మంగళవారం సుమారుగా 100 మంది రైతులు శివన్న గూడెం గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా రైతులు తమ పొలాల్లో నుంచి వెళు ్నటువంటి రీజినల్ రింగ్ రోడ్డును వెంటనే ఆ అలైన్మెంట్ను మార్చాలని లేకుంటే దేనికైనా సిద్ధమని రైతే రాజ్యం అన్న ప్రభుత్వం ఇప్పుడు రైతు పొట్ట కొడుతుందని సందర్భంగా వారు ఆందోళన వ్యక్తం చేశారు.






ఈ సందర్భంగా రైతులు తమ పొలాల్లో నుంచి వెళ్తున్నటువంటి రీజినల్ రింగ్ రోడ్డును వెంటనే ఆ అలైన్మెంట్ను మార్చాలని లేకుంటే దేనికైనా సిద్ధమని రైతే రాజ్యం అన్న ప్రభుత్వం ఇప్పుడు రైతు పొట్ట కొడుతుందని సందర్భంగా వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది రైతు ప్రభుత్వం కాదని దొంగల ప్రభుత్వం దోపిడి ప్రభుత్వం అనే సందర్భంగా రైతులు ఆందోళన చేయడం జరిగింది. ఇదే విధంగా ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోకపోతే ఈ ప్రభుత్వానికి పుట్టగతులు లేకుండా పోతుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ రీజినల్ రింగ్ రోడ్డు రూట్ మ్యాప్ ఇప్పటికైనా అసైన్మెంట్ భూములను నుంచి మాత్రమే వెళ్లే విధంగా చూడాలని బంగారం లాంటి మంచి సారవంతమైన పంటలు పొలాల నుంచి వెళ్తే రైతులు చాలా ఇబ్బందులకు గురవుల కలిసి వస్తుందని ఇప్పటికే చాలామంది రైతులకు పొలాల నుంచి ఈ రోడ్డు వెళుతుందని తెలిసి చాలామంది గుండెపోటుకు గురయ్యారని కొంతమంది హాస్పటల్లో సైతం ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని మనోవేదన చెందుతున్నారని ఈ సందర్భంగా శివన్నగూడ గ్రామంలోని రైతులు మరియు దేవరంపల్లి గ్రామ రైతులు గంగారం గ్రామ రైతులు కోరారు గంగారం మరియు శివన్నగూడ గ్రామంలో సర్వే నంబర్లు చూసుకుంటే 57, 150 ,151 ,156, 158, 161, 165 ,166 ,167, 168, 172, 183, 184, 187, 188, 192 ,193, 215 ,215/1, 215/11 ,215/12 ,215/13 ,215/22 ,215/40 ,215/42, 215/44, 215/45 ,215/46, %=శ్రుం%. అదేవిధంగా వికారాబాద్ జిల్లా దేవరంపల్లి గ్రామంలో భూముల యొక్క సర్వే నంబర్లు 51 ,75 ,76, 77 ,78 ,82 ,83 ,84 ,101 ,102, 103 ,104 ,105 , 115 ,122 ,124, 129 ,130 ,148 ,149, ఈ యొక్క గ్రామాలలో ఈ సర్వే సర్వే నెంబర్ల నుంచి త్రిబుల్ ఆర్ రూట్ మ్యాపు రెండు వారాల క్రితం ఈ మ్యాపు రిలీజ్ అవడం జరిగింది. ఈ మ్యాపు ఈ సర్వే నంబర్లు అన్ని పట్టా భూముల నుంచి చిన్న సన్న కారు రైతుల యొక్క సర్వే నంబర్లు కావడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆగ్రాహనికి గురవుతున్నారు.

మంగళవారం రైతులు శివన్నగూడ గ్రామంలో మూడు గ్రామాల ప్రజలు ఏకమై బగ్గుమన్నారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు కూడా చేయడం జరిగింది. కలెక్టరేట్ ను ముట్టడిస్తామని అదేవిధంగా హెచ్ఎండిఏకు వెళ్లి కూడా వినతిపత్రాలు ఇస్తామని సందర్భంగా వారు ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది. అదేవిధంగా గంగారం గ్రామానికి చెందిన డబ్బా అంజయ్య ఇదెక్కడి ప్రభుత్వం దోపిడి ప్రభుత్వం ,దొంగల ప్రభుత్వం, అని రైతులను ముంచే ప్రభుత్వమని రైతుల కోసం ఆలోచించే ప్రభుత్వం కాదని ఇదేవిధంగా ప్రభుత్వం మొండి వైఖరి ప్రవర్తిస్తే బాధితుల మందిరం ఆందోళన కార్యక్రమం చేస్తామని ధర్నాలు కూడా నిర్వహిస్తామని ఆమరణ నిరాహార దీక్ష కూడా సిద్ధమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అదేవిధంగా శివన్న గూడెం గ్రామానికి చెందిన సత్యనారాయణ ఈ ప్రభుత్వానికి ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చుకోవాలని కోరారు. ఈ ప్రభుత్వం బడా భూములు ఉన్న భూ కబ్జాదారులకు మరియు వెంచర్ల చేస్తున్న బడా నాయకులకు ఈ రోడ్డు వాళ్ళ పొలాలను నుంచి తీసుకు వెళ్లకుండా వాళ్లకు లాభం చేకూర్చేలా రైతులకు మాత్రం నష్టం చేకూర్చేలా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని కాబట్టి ఇలాంటి ప్రభుత్వం మాకు వద్దని మళ్లీ ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే ఈ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మారిస్తే బాగుంటుందని లేకుంటే ప్రభుత్వంకి పుట్టగతులు ఉండకుండా పోతుందని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సిహెచ్ రవి. శ్రీశైలం, నాగరాజు రాఘవేందర్ రవి మున్నూరు పాండురయ్య మున్నూరు అంజయ్య జనార్ధన్ గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి గోబెల్స్‌ను మించిపోయారు:హరీష్ రావు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. గోబెల్స్‌ను మించిపోయారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలు వింటే అబద్ధాలు సైతం ఆత్మహత్య చేసుకుంటాయన్నారు. మూసీకి ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ నీళ్లు వస్తున్నాయని రేవంత్ పచ్చి అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. కెసిఆర్ కట్టిన కాళేశ్వరం నీళ్లతోనే సిఎం రేవంత్ రెడ్డి.. మూసీ ప్రాజెక్టును చేపట్టారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజక్టులో భాగంగానే మల్లన్నసాగర్‌కు నీళ్లు వస్తున్నాయన్నారు తెలిపారు. కెసిఆర్ నిర్మించిన మల్లన్నసాగర్ హైదరాబాద్‌కు వరంగా మారిందని స్పష్టం చేశారు. నిజాలు ఒప్పుకుని.. ప్రజలకు క్షమాపణలు చెప్పాలంటూ సిఎం రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు.అన్నీ వదిలేసి.. నడి

మిగతా 2లో

## నేను లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా..?: కెటిఆర్



**హైదరాబాద్:** తనపై పెట్టిన ఫార్ముల్లా-ఈ కేసు ఒక లొట్టపీసు కేసు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోసారి చెప్పారు. ఈ విషయంలో లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం అని, సిఎం రేవంత్‌రెడ్డి లై డిటెక్టర్ పరీక్ష సిద్ధమా అంటూ సవాలు విసిరారు. ఈ పరీక్షతో ఎవరు ఏమిటో ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు. హైదరాబాద్‌కి ఫార్ముల్లా- ఈ రేసు తీసుకురావడానికి తాను అన్ని ప్రయత్నాలు చేశానని చెప్పారు. ఈ రేసు కోసం ప్రభుత్వం నుండి రూ. 46 కోట్లు ఇవ్వాలని తానే ఆదేశాలు ఇచ్చానని, ఆ డబ్బులు నేరుగా నిర్దేశిత ఖాతాలోకి చేరాయని తెలిపారు.ఇందులో రూపాయి కూడా ఎక్కడా

మిగతా 2లో

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం సాధించారు. మొత్తం 781 మంది సభ్యులకు గాను 767 మంది పార్లమెంటు సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 98.2గా నమోదైంది. సీపీ రాధాకృష్ణన్‌కు 452 మొదటి ప్రాధాన్యత ఓట్లు రాగా, ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు లభించాయి. 15 ఓట్లు చెల్లనివిగా రిటర్నింగ్ అధికారి పీ మోదీ వెల్లడించారు.పార్లమెంటు నూతన భవనంలోని ఎఫ్-101 వసుధలో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఉపరాష్ట్రపతి ఎన్నికలకు బీఆర్ఎస్, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు దూరంగా ఉన్నారు.మొత్తమ్మీద 152 ఓట్ల మెజారిటీతో సీపీ రాధాకృష్ణన్ విజయం అందుకున్నారు. భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి, బీజేపీ సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. మంగళ వారం జరిగిన ఉత్కంఠభరితమైన ఎన్నికల్లో ఆయన ప్రతిపక్ష ఇండియా కూటమి అభ్యర్థి బి. సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ విజయంతో దేశ రాజకీయాల్లో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. రాధాకృష్ణన్ గెలుపు పట్ల ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సహా పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు

మిగతా 2లో

# హస్తినలో సీఎం రేవంత్ రెడ్డి బిజీ..బిజీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఢిల్లీలో సమావేశమయ్యారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లతో పాటు, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న విద్యా పథకాలకు కేంద్ర సహకారం కోరుతూ ఆయన రెండు కీలక ప్రతిపాదనలను కేంద్ర మంత్రి ముందుంచారు. ఈ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు, రాష్ట్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.గత ప్రభుత్వం వివిధ పథకాల పేరుతో విచక్షణారహితంగా అధిక వడ్డీలకు చేసిన అప్పులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పెనుభారంగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ అధిక వడ్డీల భారం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు ప్రస్తుతం ఉన్న అప్పులను రీస్ట్రక్చరింగ్ (పునర్‌వ్యవస్థీకరణ) చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో కేంద్రం సానుకూలంగా స్పందించి, రాష్ట్రానికి సహకరించాలని కోరారు.అదేవిధంగా, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 105 నియోజకవర్గాల్లో 'యంగ్ ఇండియా మోడల్ స్కూళ్ల'ను నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కేంద్రం అందించాలని నిర్మలా సీతారామన్‌ను ఆయన అభ్యర్థించారు. ఈ రెండు అంశాలపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు సమావేశం అనంతరం సీఎం పేర్కొన్నారు.అనుకోనివిపత్తు తో సర్వం కోల్పోయిన ప్రజలను ఆదుకునేందుకు యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రానికి వెంటనే నిధులు కేటాయించాలని సిఎం రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ లో భారీ వర్షాల కారణంగా జరిగిన పంట, ఆస్తి నష్టంపై అధికారులు ఇచ్చిన నివేదికను మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి నిర్మాలా సీతారామన్‌కు అందచేశారు. అలాగే తెలంగాణ విద్యారంగంలో సమూల మార్పులు తీసుకురావడానికి తా ము చేస్తున్న కృషికి మద్దతు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో సుమారు 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మించనున్నట్లు సీఎం వివరించారు.ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగిలిన పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయన్నారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు ఉంటారని, 2.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియంతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21వేల కోట్ల వ్యయం అవుతుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ.9వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతోపాటు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు అప్పులు తీసుకు వచ్చిందని, వాటి చెల్లింపు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారిన నేపథ్యంలో వాటి రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. అంతకు ముందు పార్లమెంట్‌లో కలిసి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ముఖ్యమంత్రితో పాటు కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, పోరిక బలరాం నాయక్, సురేష్ షెట్కార్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్‌తో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఉన్నారు.నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి : రీజనల్ రింగు రోడ్డుకు (నార్త్ పార్ట్) సంబంధించి 90 శాతం భూ సేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి ఆర్థిక క్యాబినెట్ అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. జాతీయ రహదారులు, రోడ్డు రవాణా శాఖ నిబంధనల మేరకు అనుగుణంగా రీజినల్ రింగు రోడ్డు (సౌత్ పార్ట్)కు అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. రావిర్యాల, ఆమన్‌గల్ మన్ననూర్ రహదారిని నాలుగు వరుసల రహదారిగా నిర్మించాలని కోరారు. మన్ననూర్ శ్రీశైలం (ఎన్ హెచ్ 765) నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రి గడ్కరీకి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్- మంచిర్యాల మధ్య నూతన గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారిగా మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారికి అనుమతి ఇవ్వాలని కేంద్ర మంత్రి గడ్కరీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.



# నారాయణఖేడ్ మున్సిపాలిటీకి త్రాగునీరు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

సత్య మేవ జయతే. బి నారాయణ ఖేడ్ నారాయణఖేడ్ మున్సిపాలిటీలో దాదాపు 40 వేలమంది జనాభా నివసిస్తున్న తరుణంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారానికి ఒక్కరోజు కూడా త్రాగునీరు ఇవ్వకుండా ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తుందని మున్సిపాలిటీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో భూపాల్ రెడ్డి గారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బోరంచ మరియు పెద్దారెడ్డిపేట్ పంపు హౌస్ లో నుండి నారాయణఖేడ్ మున్సిపాలిటీకి రోజుకు దాదాపు 15 లక్షల లీటర్ల త్రాగునీటిని అందించే వారిని. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకొని పెద్దారెడ్డిపేట్ నుండి అడిషనల్ గా పైప్లైన్లు వేపించి మున్సిపాలిటీకి త్రాగునీరు అందించారు.కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్దారెడ్డిపేట్ పంప్ హౌస్ నుండి త్రాగునీరు రావడం నిలిపివేశారు.వారానికి ఒక్కరోజు కూడా త్రాగునీరు రావడంలేదని దీనికి కారణం ఈ అసమర్థత ప్రభుత్వం ఈ నాయకుడు అని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా ఉచితంగా కొత్త నల్ల కలెక్షన్లు ఏర్పాటు చేసి వారికి రోజు త్రాగునీరు అందించే వారిని కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త నల్ల కలెక్షన్ ఇవ్వడానికి సుమారు 5000ల రూపాయల టాక్స్ వసూలు చేస్తున్నారని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు.
ఇప్పటికైనా ఈ పాలకులు నిద్రలేచి నారాయణఖేడ్ మున్సిపాలిటీకి త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



వీరు తక్షణమే స్పందించి మున్సిపాలిటీ ప్రజలకు త్రాగునీరు అందించకపోతే మున్సిపల్ ప్రజల తరఫున బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారి నాయకత్వంలో భారీ పోరాటానికి దిగుతుందని నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, సతీష్ దేశ్ముఖ్ పిలుపునిచ్చారు.

# సిఎం రేవంత్ రెడ్డి గోబెల్స్‌ను మించిపోయారు:హరీష్ రావు

బజారులో నిలబడినట్లుగా ముఖ్యమంత్రి తీరు ఉందంటూ నిప్పులు చెరిగారు. కెసిఆర్ నిర్మించిన ప్రాజక్టులకు రిబ్బన్లు కట్ చేయటానికి.. జేబులో కత్తెర పెట్టుకుని రేవంత్ రెడ్డి తిరుగుతున్నారంటూ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కుర్చీకి ఉన్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి తగ్గిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళశారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్‌కు నీళ్లు తెస్తామన్న సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందించారు. మేడిపండు చూడు మేలిమై ఉండును పొట్ట విప్పి చూడు పురుగులు ఉండును అన్నట్టు రేవంత్ రెడ్డి నోరు విప్పితే అబద్ధాలు తప్ప ఏం లేదని రుజువయిందని దుయ్యబట్టారు.
తాము అధికారంలో ఉన్నప్పుడే ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ను పూర్తి చేశామని హరీష్‌రావు తెలిపారు. సోమవారం రేవంత్ రెడ్డి ప్రారంభించిన ట్యాంకులు కెసిఆర్ హయాంలో ప్రారంభించినవి అని పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు తామే కట్టామంటున్నారని, వారిలాగా చిన్నగా ఆలోచించి పేర్లు మార్చాలని తాము అనుకోలేదని అన్నారు. టిఆర్ఎస్ వచ్చిన తర్వాత నీటిపారుదుల శాఖ మంత్రిగా తానే ఉన్నానని, ఎల్లంపల్లి ప్రాజెక్టు హై లెవెల్ బ్రిడ్జి, ఆర్‌అండ్ఆర్ పూర్తి కాలేదని చెప్పారు. భూ సేకరణ పూర్తి కాలేదని, గ్రామ ప్రజలను ఖాళీ చేయించలేదని అన్నారు. టిఆర్ఎస్ వచ్చిన తర్వాత ఎల్లంపల్లి ప్రాజెక్టును 2052 కోట్లతో పూర్తి చేసి 2016లో పూర్తిస్థాయిలో 20 టిఎంసిల నీళ్లు నింపామని వెల్లడించారు. రేవంత్‌రెడ్డి లాగా తాము చిల్లర రాజకీయాలకు పోలేదని, సోమవారం సిఎం చేసిన శంకుస్థాపనకు కూడా తాము నిర్మించిన కాళేశ్వరం నీళ్లనే తీసుకెళ్తున్నారని అన్నారు.ఎల్లంపల్లి కెపాసిటీ 20 టిఎంసిలు అని అందులో డెడ్ స్టోరేజ్ మూడు టిఎంసిలు అని, మిగిలిన 17 టిఎంసిల్లో సొంత ఆయకట్టు 1,65,000 ఎకరాలు అంటే 12 టిఎంసిలు పోతాయని చెప్పారు. ఎన్‌టిపిసి విద్యుత్ ఉత్పత్తికి ఆరున్నర టిఎంసిలు అని, మంచిర్యాల నియోజకవర్గంలో గూడెం లిఫ్ట్‌కు మూడు టీఎంసీలు అని చెప్పారు. లోకల్లో రామగుండం లిఫ్ట్‌కు ఒక టిఎంసి వాడుకుంటామని, దానికి సామర్థ్యం కంటే ఎక్కువ ఇప్పటికీ వాడుతున్నామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఎల్లంపల్లి కెపాసిటీకి మించి మరో 20 టిఎంసిలు హైదరాబాద్‌కి ఎలా తెస్తారని ప్రశ్నించారు. గండిపేట దగ్గర కొబ్బరికాయ కొట్టారంటే ఆ గండిపేటకు హిమాయత్ సాగర్‌కి వచ్చే నీళ్లు కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు అని పేర్కొన్నారు. కాళేశ్వరం అంటే మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్‌లు, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెన్,203 కిలోమీటర్ల టన్నెలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్ అని, ఈ 15 రిజర్వాయర్లలో ఒక రిజర్వాయర్ మల్లన్న సాగర్ అని,అది కాళేశ్వరంలో అంతర్భాగం అని వ్యాఖ్యానించారు. ఎల్లంపల్లి నుండి మల్లన్న సాగర్‌కు నీళ్లు గాలిలో వస్తున్నాయా..? అని నిలదీశారు. ఎల్లంపల్లిలో మేడారం దగ్గర మోటర్లు ఆఫ్ చేస్తే మేడారం రిజర్వాయర్లో పడతాయని, లక్ష్మీ పంప్ హౌస్ ఆన్ చేస్తే వరద కాలువలో పడతాయని చెప్పారు. అక్కడి నుంచి మిడ్ మానేరుకు నీళ్లు వస్తాయని, అక్కడి నుంచి అనంతగిరి రిజర్వాయర్‌కు వస్తాయని తెలిపారు. అక్కడ నుండి రంగనాయక సాగర్‌కు, అక్కడి నుంచి మళ్లీ మోటార్ ఆన్ చేస్తే మల్లన్న సాగర్‌కు వస్తాయని వివరించారు. ఎల్లంపల్లి నుండి మిడ్ మానేరు దాకా కూడా కెనాల్స్ గాని, గ్రావిటీ కెనాల్ కానీ, రిజర్వాయర్లు గాని, సబ్ స్టేషన్లు గాని, పంప్ హౌస్‌లు అన్నీ నిర్మించింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు.

మల్లన్నసాగర్ కట్టొద్దని 2016లో రేవంత్‌రెడ్డి దీక్ష చేశారని హరీష్‌రావు అన్నారు. మల్లన్న సాగర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కట్టారని అంటున్నారని, 2009లో వైఎస్ఆర్ మల్లన్న సాగర్ కడితే 2016లో రేవంత్‌రెడ్డి దీక్ష ఎందుకు చేశారని ప్రశ్నించారు. తమ హయాంలో మల్లన్న సాగర్‌లో నష్టపోయిన బాధితులకు 250 గజాల స్థలంలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లను కట్టించామని చెప్పారు. రేవంత్‌రెడ్డి మూసీలో ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు కెసిఆర్ కట్టించిన డబుల్ బెడ్‌రూమ్‌లను ఇచ్చారని అన్నారు. 2008లో కేంద్రానికి డిపిఆర్ పంపితే 2012లో డిపిఆర్‌ను తిప్పి పంపారని చెప్పారు. కెసిఆర్ ప్రభుత్వం సాధించిన విజయాలను కూడా రేవంత్‌రెడ్డి తన విజయంగా చెప్పుకుంటారని విమర్శించారు.రేవంత్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా కెసిఆర్ ఒక దీక్షతో మల్లన్న సాగర్ కట్టారని, ఆ మల్లన్న సాగర్ ఇప్పుడు హైదరాబాద్‌కు, రైతులకు ఒక వరంగా మారిందని వ్యాఖ్యానించారు. ఇంకా కొన్ని రోజులైతే సెక్రటేరియట్‌కి కూడా పునాదిరాళ్లు తానే మోసానని రేవంత్‌రెడ్డి అంటాడేమో అని పేర్కొన్నారు. అమరవీరుల స్థూపానికి కూడా తానే మేస్త్రి అని అంటారని, జిల్లాల్లో కట్టిన కలెక్టరేట్లను కూడా కాంగ్రెస్ కట్టిందని అంటే కూడా ఆశ్చర్యపోవాల్సిందే లేదని, ఎక్కువ మాట్లాడితే చార్మినార్ కూడా తన తాత కట్టిండు అని చెప్పుకుంటారని విమర్శించారు. అధికార మదంతోనో, ధన బలంతోనో తిమ్మినిబమ్మిని చేద్దామని చూస్తే జనం సహించరు అని, జనం బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.

# దేవ్‌జీకి మావోయిస్టు పగ్గాలు

నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ సారయ్య ఇటీవల ఎన్కౌంటర్లో మరణించిన అనంతరం కొద్ది నెలలుగా మావోయిస్టు దళపతి నియామకం జరగలేదు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లాకు చెందిన నంబాల అనంతరం, తాజాగా తెలంగాణ దళిత కుటుంబానికి చెందిన తిరుపతి నియామకం తెలుగులోకి వచ్చింది. మావోయిస్టు పార్టీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎందరో దళ సభ్యులు కీలక నాయకులుగా పనిచేసిన చరిత్ర ఉంది. తాజాగా మళ్లీ తెలుగువాడికే మావో యిస్టు పార్టీ దళపతిగా అవకాశం లభించడం ప్రత్యేకతను సంతరించుకుంది. మావోయిస్టు పార్టీ నూతన జాతీయ ప్రధాన కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్'జీ%ా% సంజీవ్, చేతన్, రామన్న, దేవ్'జీ అనే పేర్లతో దళంలో కీలక బాధ్యతలు పోషించారు. అయితే చిరకాలంగా దళంలో దేవ్'జీ అనే పేరే వాడకంలో ఉంది. కోరుట్లకు చెందిన తిపిరి వెంకట నరసయ్య, గంగుబాయి దంపతులకు 1966లో తిరుపతి జన్మించారు. ఆయనకు ముగ్గురు తోబుట్టువులున్నారు. అక్కయ్య లీల తన కుటుంబంతో హైదరాబాదులో స్థిరపడ్డారు పెద్ద తమ్ముడు వెంకటి మృతిచెందగా ఆయన భార్య రాజనర్సు కుటుంబం ప్రస్తుతం తిరుపతి పుట్టి పెరిగిన ఇంట్లోనే జీవిస్తోంది.చిన్న తమ్ముడు గంగాధర్ కుటుంబం కోరుట్లలోనే ఉంటున్నారు. కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యాభ్యాసం సమయంలో ఆర్ఎస్‌యు అధ్యక్షునిగా తిరుపతి పనిచేశారు. అనంతరం 1983లో కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ తీసుకున్నారు. 1984లో ఆయనను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్'కు తరలించగా, బెయిల్'పై ఇంటికి వచ్చిన తిరుపతి అడ్వకేట్'ను కలిసి వస్తానని వెళ్లి, మళ్లీ ఇంతవరకు తిరిగి రాలేదు. చత్తీస్'ఘఢ్' కు చెందిన మావోయిస్టు జిల్లా కార్యదర్శి సృజన అనే ఆదివాసి మహిళతో దళంలోనే తిరుపతికి వివాహం జరిగినట్లు సమాచారం. కరోనా సమయంలో మహారాష్ట్రలోని గడిచిరోలి ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో ఆమె మృతి చెందింది. దళంలోనే ఏకమైన వీరికి ఎలాంటి సంతానం కలగలేదని సమాచారం. దళంలోకి వెళ్లిన తర్వాత కుటుంబ సభ్యులు ఆయన్ని కలవాలని ఎంత ప్రయత్నించినా వీలు కాలేదు. ఆయన కూడా స్వగ్రామానికి రావడానికి, బంధువులకు కలవడానికి ప్రయత్నించలేదు. దళంలో చేరిన తిరుపతి మొదట మహారాష్ట్రలోని గఢ్చిరోలి జిల్లా కార్యదర్శిగా సంజీవ్ పేరుతో పనిచేశాం.తదుపరి రాష్ట్ర కమిటీ సభ్యునిగా చేతన్ పేరుతో, అంతరం మిల్ట్రీ కమిషన్ సభ్యునిగా రామన్న పేరుతో పనిచేశారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం

తెలిపారు. రాధాకృష్ణన్ దశాబ్దాల ప్రజా జీవితానుభవం దేశ పురోగతికి దోహదపడుతుందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆకాంక్షిం చారు. ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని శు భాకాంక్షలు తెలిపారు.సీపీ రాధాకృష్ణన్ అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా నిలుస్తారని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన, "సీపీ రాధాకృష్ణన్ తన పదవిని అద్భుతంగా నిర్వహిస్తారు. ఆయనకున్న అపార అనుభవం, నాయకత్వ పటిమ దేశ ప్రగతికి ఎంతగానో తోడ్పడతాయి" అని పేర్కొన్నారు. తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్, బీజేపీలో సీనియర్ నేతగా సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని కలిగి ఉన్నారు. ఎన్డీఏ పక్షాల నుంచి సంపూర్ణ మద్దతు లభించడంతో ఆయన విజయం సులువైంది. మరోవైపు, ప్రతిపక్షాల అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికి ఆశించిన స్థాయిలో ఓట్లు దక్కలేదు.రాధాకృష్ణన్ విజయంపై కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, బీజేపీ నేతలు సోషల్ మీడియా ద్వారా అభినందనల వర్షం కురిపించారు. ఆయన సొంత రాష్ట్రమైన తమిళనాడులో బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నాయి. పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు ఈ విజయాన్ని పార్టీ బలానికి నిదర్శనంగా అభివర్ణించారు. రాధాకృష్ణన్ నాయకత్వంలో దేశం నూతన ప్రగతి పథంలో పయనిస్తుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు రానున్న రాజకీయ పరిణామాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## నేను లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా..?: కెటిఆర్

తారుమారు కాలేదని, ప్రతి రూపాయికి లెక్క ఉందని అన్నారు. అలాంటప్పుడు అవినీతి ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రాసిక్యూషన్ చేసినా, ఛార్జిషీట్లు వేసినా ఏమీ చేయలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, గ్యారెంటీలపై పోరాడుతామని పునరుద్ఘాటించారు. గతంలో రూ. 50 లక్షల నోట్ల కట్టలతో కెమెరాలకు అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి గురించి కూడా ప్రజలు తెలుసుకుంటారని అన్నారు. ప్రజల సమస్యల నుండి దృష్టి మళ్లించడానికి ప్రభుత్వం ఫార్ములా–ఈ కేసును ముందుకు తెచ్చిందని ఆరోపించారు. కానీ తాము మాత్రం ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని కెటిఆర్ స్పష్టం చేశారు.

## నేపాల్ తదుపరి ప్రధాని ఎవరు?

మన పొరుగు దేశం నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తారాస్థాయికి చేరింది. యువత (జెన్–జీ) చేపట్టిన తీవ్ర ఆందోళనల ధాటికి ప్రధాని కేపీ శర్మ ఓలీ (73) ప్రభుత్వం మంగళవారం కుప్పకూలింది. ఆయనతో పాటు దేశ అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్ కూడా రాజీనామా చేయడంతో దేశం అనిశ్చితిలో పడింది. ఈ నేపథ్యంలో, దేశ తదుపరి ప్రధాని ఎవరు అనే చర్చ మొదలైంది. ఈసారి ప్రధాని పదవి రేసులో ఓ ర్యాపర్, అమెరికాలో చదువుకున్న ఆర్థికవేత్త వంటి అనూహ్యమైన పేర్లు వినిపిస్తుండటం ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి రేపుతోంది.
ప్రస్తుతం ప్రధాని పదవికి ముగ్గురి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. వీరిలో మొదటి వ్యక్తి ఖాట్మండూ మేయర్, ప్రముఖ ర్యాప్ గాయకుడు అయిన బాలేంద్ర షా (బాలెన్ షా). సోషల్ మీడియాలో యువత నుంచి ఆయనకు విపరీతమైన మద్దతు లభిస్తోంది. శాంతియుతంగా ఉండాలంటూ ఆయన చేసిన విజ్ఞప్తికి "బాలెన్ అన్నయ్యే మా నాయకుడు" అంటూ యువత స్పందించింది.
మరొకరు సుమనా శ్రేష్ఠ (40). అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ) నుంచి ఎంబీఏ చేసిన ఈమె, గతంలో నేపాల్ విద్యా, సైన్స్, టెక్నాలజీ మంత్రిగా పనిచేశారు. మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌గా తనను తాను పరిచయం చేసుకుని, పార్లమెంటులో లింగ సమానత్వం గురించి మాట్లాడి వార్తల్లో నిలిచారు. ఇక డార్క్ హార్స్‌గా మాజీ జర్నలిస్ట్, రెండుసార్లు ఉప ప్రధానిగా పనిచేసిన రవి లామిచ్ఛానే (49) పేరు కూడా వినిపిస్తోంది. అయితే, సహకార సంఘాల పొదుపు కేసులో ఆయన ఏప్రిల్‌లో అరెస్ట్ కావడం ప్రతికూలాంశంగా మారింది.
ప్రభుత్వం సోషల్ మీడియాపై నిషేధం విధించడంతో 36 గంటల క్రితం ఆందోళనలు మొదలయ్యాయి. ప్రభుత్వం వెంటనే నిషేధాన్ని ఎత్తివేసినా, నిరసనలు ఆగలేదు. దేశంలో పెరిగిపోయిన అవినీతి, ఆర్థిక అభివృద్ధి లేకపోవడంపై జెన్–జీ యువత భగ్గుమంది. కాఠ్‌మాండూ వీధుల్లో మొదలైన ఈ ఆందోళనలు హింసాత్మకంగా మారి, ప్రభుత్వ భవనాలకు నిప్పు పెట్టే స్థాయికి చేరాయి. ఈ ఘర్షణల్లో సోమవారం 19 మంది, మంగళవారం మరో ఇద్దరు మరణించారు. యువత ఆగ్రహం కట్టలు తెంచుకోవడంతో ప్రధాని ఓలీ తన పదవికి రాజీనామా చేయక తప్పలేదు. ప్రస్తుతం ఓలీ నేతృత్వంలోని అధికార కూటమి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. నేపాలీ కాంగ్రెస్, మావోయిస్ట్ సెంటర్ వంటి భాగస్వామ్య పక్షాలు కూడా కూటమి నుంచి వైదొలగే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే జరిగితే ప్రభుత్వం పడిపోయి, బాలేంద్ర షా లేదా సుమనా శ్రేష్ఠ వంటి యువ నాయకులకు దేశాన్ని ముందుకు నడిపే అవకాశం దక్కవచ్చు.

## ఉక్రెయిన్‌లో పెన్షనర్లపై రష్యా బాంబు దాడి.. 21 మంది మృతి

తూర్పు ఉక్రెయిన్‌లో మంగళవారం ఒక గ్రామంపై రష్యా గ్లైడ్ బాంబు దాడికి 21 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 24 మంది తీవ్రంగా గాయపడ్డారు. డొనెట్స్క్ రీజియన్ లోని యరోవా గ్రామంలో పెన్షన్ల కోసం బారులు తీరిన వృద్ధులపై ఈ బాంబు దాడి జరగడం శోచనీయం. ఈ దాడి అత్యంత పాశవికమని , రష్యా తన దురాక్రమణకు తగిన మూల్యం చెల్లించుకునేలా అదనపు ఆంక్షలు విధించేలా చర్యలు తీసుకోవాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అంతర్జాతీయ సమాజాన్ని అభ్యర్థించారు. ప్రపంచం మౌనంగా, అచేతనంగా ఉండరాదని ఆయన అన్నారు. అమెరికా , ఐరోపా దేశాలు ప్రతీకార చర్యలు తీసుకోవాలని కోరారు. జి 20 కూటమి దేశాలు తీవ్రంగా స్పందించినప్పుడే రష్యా తన మారణహోమాన్ని ఆపుతుందని టెలిగ్రామ్ ద్వారా తెలియజేశారు.

## టిజిఎస్ ఆర్‌టిసి వినూత్న సేవా కార్యక్రమం- 'యాత్రాదానం'

సామాజిక బాధ్యతలో భాగంగా 'యాత్రాదానం' అనే వినూత్న కార్యక్రమానికి టిజిఎస్ ఆర్‌టిసి శ్రీకారం చుట్టింది. వ్యక్తుల పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభ కార్యాలు, తదితర ప్రత్యేకమైన, ఆనందదాయకమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహార యాత్రలకు తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. తాము జరుపుకునే శుభదినాన తగిన మొత్తాన్ని సంస్థకు విరాళంగా అందజేయడం ద్వారా వారికి ఆర్‌టిసి బస్సు సదుపాయం కల్పిస్తుంది. హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంగళవారం యాత్రాదానం కార్యక్రమ పోస్టర్ ను రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఎండి సజ్జనార్ తో పాటు ఈడీలు మునిశేఖర్, రాజశేఖర్, ఖుష్రోషా ఖాన్, వెంకన్న, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, హెచ్‌ఓడీలు శ్రీధర్, శ్రీదేవి, ఉషాదేవి, ప్రభులత, కవిత, తదితరులు పాల్గొన్నారు. యాత్రదానం కార్యక్రమ నిర్వహణ కోసం పేరుతో ప్రత్యేక నిధిని సంస్థ ఏర్పాటు చేసింది.వ్యక్తులతో పాటు ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్ఆర్ఐలు, అసోసియేషన్స్, ఎన్‌జిఓలు స్పాన్సర్ చేసి అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్లొచ్చు. సంతోషకరమైన రోజుల్లో ఈ కార్యక్రమం ద్వారా ఇతరుల్లోనూ ఆనందం కలిగించవచ్చు. ఈ యాత్రాదాన కార్యక్రమాన్ని వ్యక్తులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కూడా వినియోగించుకోచ్చు. యాత్రాదాన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక స్థలాలను కవర్ చేస్తే ప్రత్యేక టూర్ ప్యాకేజీలను సంస్థ రూపొందించింది. దాతలు చెల్లించే విరాళం మేరకు కిలోమీటర్ల ఆధారంగా ఎసి, సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్ ప్రెస్ బస్సులను విహారయాత్రలకు సంస్థ ఏర్పాటు చేస్తుంది. టూర్ ప్రారంభానికి వారం రోజుల ముందు బస్సులను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.స్థానిక ఆర్‌టిసి డిపో అధికారులను సంప్రదించి యాత్రాదానం కింద బస్సులను బుకింగ్ చేసుకోవచ్చు. ఆర్‌టిసి హెల్ప్ లైన్ నంబర్లు 040 69440000, 040 23450033 కాల్ చేసి సమాచారం ఇస్తే సంబధిత ఆర్‌టిసి అధికారులు ఫోన్ చేసి యాత్రాదాన టూర్ ప్యాకేజీల వివరాలను తెలియజేస్తారు.యాత్రాదాన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా వినూత్న ఆలోచనతో యాత్రాదానం కార్యక్రమాన్ని అమల్లోకి తెస్తున్న ఆర్‌టిసి యాజమాన్యాన్ని అభినందించారు. ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని చాలా మందికి ఉంటుందని, అలాంటి వారికి యాత్రాదానం కార్యక్రమం ఒక వరమని అన్నారు. కార్పొరేట్ సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా టిజిఎస్ ఆర్‌టిసి యాత్రానిధికి విరాళాలు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. వ్యక్తులు కూడా తమ ప్రత్యేకమైన, ఆనందదాయమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులకు యాత్రలను దానం చేసి తమ ఉదారతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం క్షేత్ర స్థాయిలో విజయవంతం చేయడంలో ఆర్‌టిసి సిబ్బంది కృషి చేయాలన్నారు.ప్రజలకు మెరుగైన ర్వాణా సేవలను అందించడంతో పాటు సామాజిక బాధ్యత గల సంస్థగా ముందుకు వచ్చి యాత్రాదానం అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఆర్‌టిసి ఎండి సజ్జనార్ అన్నారు. భారతదేశంలోనే మొదటిసారిగా ప్రారంభిస్తున్న రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వస్తోందనివెల్లడించారు.

సత్యమేవ జయతే

బుధవారం 10 సెప్టెంబర్ 2025

## ఉపరాష్ట్రపతి ఎన్నికలకు బి ఆర్ ఎస్ దూరం

### కాంగ్రెస్ బిజెపి రెండు జాతీయ పార్టీలు తెలంగాణకు శత్రువులే..

### రెండు జాతీయ పార్టీలు ఢిల్లీలో కుస్తీ తెలంగాణలో దోస్తీ... బి ఆర్ ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్. పి అశోక్..



సత్య మే వ జయతే వికారాబాద్ టౌన్.బి ఆర్ ఎస్ బిజెపి ఒకటే, కాంగ్రెసు బి ఆర్ ఎస్ ఒకటే అని ప్రచారం చేస్తున్న రెండు పార్టీల దద్దమ్మలకు ఉపరాష్ట్రపతి ఎన్నికల విషయంలో బి ఆర్ ఎస్ పార్టీ తీసుకున్న నిర్ణయంతో రెండు పార్టీలు క్షమాపణ చెప్పాలి. ప్రస్తుతం తెలంగాణలో ఎరువులు యూరియా కొరత వల్లరైతులు కష్టాలలో ఉన్నారు. దీనికి అటు కేంద్రం బిజెపి ఇటు రాష్ట్రం కాంగ్రెస్ రెండు కారణం కాబట్టి అటు ఎన్ డి ఏ బీజేపీ అభ్యర్థికి మరియు ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థికి తెలంగాణను దగా చేస్తున్న రెండు జాతీయ పార్టీలకు మద్దతు ఇచ్చేది లేదు ఆ పార్టీలు నిలబెట్టిన అభ్యర్థులు మంచోలై ఉండవచ్చు కానీ తెలంగాణ రైతులకు ద్రోహం చేసిన రెండు జాతీయపార్టీలకు మద్దతు ఇచ్చేది లేదు తెలంగాణ రైతు పక్షపాత పార్టీగా బి ఆర్ ఎస్ ఈ ఎన్నికలో తటస్థంగా ఉంటుంది.

## గ్రూప్-1 పై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు: మెతుకు ఆనంద్



సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ గ్రూప్-1 పరీక్షల కేసులో మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని %బ+ూాజ% ని హైకోర్టు ఆదేశించడం తో నిరుద్యోగ యువతకు న్యాయం జరిగింది.ఎన్నో అవకతవకలతో పరీక్షలు నిర్వహించి, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ మరియు రేవంత్ రెడ్డి కి హైకోర్టు తీర్పు చెంప పెట్టు లాంటిది.

అయ్యా రేవంత్ రెడ్డి.. %ఖజ=% గారి మీద, %దీ=ూ% పార్టీ మీద విమర్శలు చేయడం పైన ఉన్న శ్రద్ధ కొంచమైనా విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి నిర్వహించాల్సిన పరీక్షల పైన పెడితే బాగుంటుంది. ఇకనైనా విద్యార్థులకు, నిరుద్యోగులకు క్షమాపణలు చెప్పి, హైకోర్టు ఆదేశాల ప్రకారం ఇచ్చిన గడువు లోపు రీ-వాల్యుయేషన్ లేదా రీ-మెయిన్స్ పరీక్ష నిర్వహించి, విద్యార్థుల గందరగోళానికి తెరదించాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

## కాళోజి కి నివాళులు అర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...




సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.పద్మవిభూషణ్, ప్రజాకవి, స్వర్గీయ కాళోజీ నారాయణ రావు గారి 111 జయంతి సందర్భంగా అసెంబ్లీ లాంజ్ లో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, శాసనపరిషత్ చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు,డిప్యూటీ చైర్మన్ శ్రీ బండ ప్రకాష్ ముదిరాజ్, శాసనపరిషత్ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారు, లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు..

## ఎస్ పి నారాయణ రెడ్డి ని మర్యాద పూర్వక గా కలిసి న అధనపు ఎస్ పి...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. నిర్మల్ జిల్లా నుండి జిల్లా కు అదనపు ఎస్పీ గా వచ్చిన బి.రాములు నాయక్ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది..

## రేపే ఉత్తమ రక్త దాత అవార్డు గ్రహీత ఓం ప్రకాష్ అన్న జన్మదిన సందర్బంగా రక్తదాన శిబిరం




సత్య మేవ జయతే. బి నారాయణ ఖేడ్ రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయగలరని రక్తదాతలకు కోరుచున్నాం. ఈ రక్తదాన శిబిరం"నోవా హాస్పిటల్"లో ఉదయం 9 గంటలకు ప్రారంభమగును కావున రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి. రేపు జరిగే ప్రముఖ సామాజిక సేవకర్త డి ఓం ప్రకాష్ గారి జన్మదినం సందర్భంగా మెగా రక్తార శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఓం ప్రకాష్ అన్న అభిమానుల సంఘం తరపున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఓం ప్రకాష్ అభిమానులు ఆత్మీయులు శ్రేయోభిలాషులు ఇట్టి రక్తదాన శిబిరాన్ని పాల్గొని విజయం చేయగలరని కోరుతున్నాం. స్థలం నోవా హాస్పిటల్ కారస్ గుత్తి రోడ్ నారాయణఖేడ్

# కార్మికుల హక్కులను పెట్టుబడి దారులకు కట్టబేడుతున్న కేంద్ర ప్రభుత్వం.

### లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా ఉద్యమం.

### డిసెంబర్ 7-9 తేదీల్లో మెదక్ లో సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు

### సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్




సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్కార్మికుల హక్కులను పెట్టుబడి దారులకు కట్టబేడుతున్న కేంద్ర ప్రభుత్వంపై,కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కొడ్స్ వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని డిసెంబర్ 7-9 తేదీల్లో మెదక్ లో సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు నిర్వహిస్తున్నామని

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్ తెలిపారు. మంగళవారం నర్సాపూర్ కేంద్రంలో నిర్వహించిన కార్మికులు ఎదురకొంటున్న సమస్యలు ప్రభుత్వలా విధానాలు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఆయన హాజరై మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్న సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు డిసెంబర్ 7-9 తేదీల్లో మొదటి సారిగా మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కుంతుందని అన్నారు. కార్మిక చట్టాలను మర్చి పెట్టుబడిదారులకు ఊడిగం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు.పని గంటలు పెంచి కార్మికులపై భారలు వేస్తున్నారని అన్నారు.కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. పరిశ్రమలలో కాంట్రాక్టు కార్మికులకు భద్రత లేకుండా పోతుందని అన్నారు. స్కీమ్ వర్కర్స్ కు సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైస్ చేయడం లేదని అన్నారు.మెదక్ జిల్లాలో మొదటి సారిగా సీఐటీయూ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఉమ్మడి మెదక్ జిల్లాలో అనేక కార్మిక పోరాటాలు నిర్వహించమని తెలిపారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా కార్మికుల, ఉద్యోగుల సమస్యలపై సెమినార్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మహాసభల సందేశాన్ని జిల్లాలోని ప్రతి కార్మికునికి చేరవేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మహాసభల జయప్రదం కోసం జిల్లా ప్రజానీకం, కార్మికులు, ఉద్యోగులు, శ్రేయోభిలాషులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అంగన్వాడి, ఆశ, గ్రామపంచాయతీ, మున్సిపల్, మధ్యాహ్న భోజనం రంగల తో పాటు ఇతర రంగాల కార్మికులకు అనేక రకాల పనులు చేయిస్తూ పని భారాన్ని పెంచుతూ, సరైన సమయంలో వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, నాయకులు చెంద్రయ్య, నర్సింలు, పెంటయ్యా, రుబ్లీ, పుష్ప, అనిత తదితరులు పాల్గొన్నారు

## ప్రజాకవి స్వర్గీయ కాళోజీ నారాయణరావు 111 వ జయంతి సందర్బంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



.. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. మంగళ వారము వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సమావేశము హాలు నందు బి సి వెల్ఫేర్ అధికారి అద్వర్యం లో ఏర్పాటు చేసిన స్వర్గీయ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి," పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడు. అతను స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణా ఉద్యమకారుడు. అతను 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌరు పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు. అతని జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించిందని. తెలంగాణ తొలిపొద్దు కాళోజీ. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్తానిక సమస్తలు సుదీర్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి,ఆర్ డి ఓ వాసు చంద్ర, బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు...

# కాళోజి సేవలు మరువలేనివి.

### కాళోజి కవిత్వం తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు.

### తాసిల్దార్ తులసిరామ్.



సత్యమేవ జయతే: టేక్మాల్ కాలుజి నారాయణరావు కవిత్వం ద్వారా తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన మహానుభావులు అని తాసిల్దార్ తులసి రామ్ అన్నారు. తెలంగాణ ప్రజాకవి, పద్మవిభూషణ్, డాక్టర్ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని మంగళవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో కలిసి కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళ్ళి అర్పించిన తాసిల్దార్ తులసి రామ్.

ఈ సందర్భంగా తాసిల్దార్ తులసి రామ్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలుగు సాహిత్యానికి, తెలంగాణ ఉద్యమానికి అక్షరయోధులుగా నిలిచారని, ఆయన కవితా భావాలను తెలంగాణ యాసలో సులువుగా అందరికి అర్థమయ్యే విధంగా చెప్పేవారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి కాళోజీ. ఈయన తెలంగాణ ఉద్యమాలతో పాటు స్వాతంత్ర ఉద్యమాలలో కూడా చురుకుగా పాల్గొన్నారు. ఆయన జీవితాన్ని తెలంగాణ ప్రజల కోసం అంకితం చేసిన మహనీయుడు కాళోజీ. తెలంగాణ భాష అణచివేతకు వ్యతిరేకంగా గళం విప్పి, కలం ఎత్తిన వ్యక్తి కాళోజీ, అందుకు తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జన్మదినాన్ని తెలంగాణ భాష దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు యువత మహనీయుల అడుగుజాడల్లో నడవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కిషోర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భాషకు యాసే తీయనిధి.

### ఘనంగా తెలంగాణ భాష దినోత్సవం

### నిర్వహించిన సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ యాజమాన్యం.

### మన భాషే మన ఊపిరి.

### పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి .



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి.. తెలంగాణ నేలకు పోరాట స్ఫూర్తి నేర్పిన కలం కాళోజి. తెలంగాణలో భాషా సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నంగా ప్రజల గుండె గోసా యాసను అక్షరబద్ధం చేసి తెలంగాణ సాహిత్యానికి పట్టాభిషేకం చేసిన మహాకవి పద్మ విభీషణ్ కాళోజి జయంతిని పురస్కరించుకొని మంగళవారం నాడు సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాలో కాలోజీ నారాయణ రావు 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాళోజి చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకాశాన్నంటాయి. ఐదవ తరగతి విద్యార్థులు చేసిన నృత్య విన్యాసం చూపరులను అబ్బురపరిచాయి. తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ భాష అంటే కేవలం బడుల్లో నేర్చుకొనే అక్షరాల గుత్తి కాదు, భాష అంటే జీవన తరీక, మన ఎరుక, మన గుండె చప్పుడు అని అన్నారు. అందునా మనదైన తెలంగాణ భాషలో ప్రతి పదం ఎనక రైతు చెమట వాసన, కూలీ శ్వాస, అమ్మ ప్రేమ, ఈ మట్టి పరిమళంలో ఉన్నాయన్నారు. ఎన్నో ఏళ్లుగా స్వపరిపాలన కోసం చేసిన మన పోరాటానికి కారణమైన ఎన్నో వివక్షలో అతి ముఖ్యమైనది మన భాష, యాసల పట్ల నాటి వలస పాలకులు మొదలు ప్రజల వరకు చేసిన పరాచకాలే అన్నారు. వాటిని తట్టుకోలేని ప్రతి తెలంగాణ వాది హృదయం ఉప్పొంగి పోయిందన్నారు . మా భాష ఇదే, మా యాస ఇదే అని ఎలుగెత్తి చాటింది మన తెలంగాణ భాష అని అన్నారు. మన భాష బడి పలుకుల భాష మాత్రమే కాదని, పలుకుబడుల భాషగా గౌరవం పొందే రోజు రావాలని కాలోజీ ఎంతగానో తపనపడ్డారన్నారు. అందుకోసమే తన ప్రతి రాతల ఆ భాషకు కావ్యగౌరవం దక్కేటట్టు రాస్కొచ్చిండ్రు అన్నారు. కానీ నేటి తరం చేస్తున్నది చూస్తుంటే ఏమనాలో అర్థం కావడం లేదన్నారు. పుస్తకాలను చదివే తరం తగ్గి ఇన్స్టాగ్రామ్ రీలల్లోనే అన్ని తెలుసుకునే తరం మొదలైంది అన్నారు. సోషల్ మీడియా రాతలలోనో కనిపిస్తున్న భాష మనదే అయిన అందులో వాళ్ళు చెబుతున్న సందర్భం 365 రోజులలో ఏ పది పదిహేను రోజుల్లో అచ్చే మన దసరా, సంక్రాంతి, పండగలప్పుడు తప్ప, మిగిలిన మన జీవితం మన కల్చర్ ఎంత గొప్పదో చెప్పే ప్రయత్నాలు మాత్రం జరగకపోవడం బాధని తెప్పిస్తున్నాయన్నారు. మన పండగలప్పుడు చేసే తంతు కన్నా మన ఇంట్లో మాట్లాడే భాషను ప్రపంచానికి తెలియజేయాలన్నారు. అప్పుడే నిజమైన తెలంగాణ భాష బతికి బట్ట కడుతుందన్నారు. విద్యార్థులకు తెలుగు భాషా పట్ల సంస్కృతి పట్ల సాంప్రదాయాల పట్ల తెలంగాణ భాష గొప్పతనాన్ని విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఉషారాణి వివరించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### యాలాల ఎస్‌హెచ్ఓగా విఠల్ రెడ్డి

**- మరోసారి మండల ఎస్ఐగా బాధ్యతలు.**



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా...తాండూరు, : యాలాల మండల పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఓగా విఠల్ రెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆయన పోలీస్‌స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ గిరిని బదిలీ చేశారు. దీంతో ఆయన స్థానంలో ఎస్‌హెచ్ఓగా విఠల్ రెడ్డిని నియమించారు.

బాధ్యతలు స్వీకరించిన విఠల్ రెడ్డి గతంలో ఇదే పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐగా పనిచేశారు. తాజాగా ఆయన మరోసారి యాలాల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటికే ఇదే పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐ2గా విఠల్ కొనసాగుతున్నారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ విఠల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తాననని అన్నారు..

### బుయ్యని దంపతులకు శుభాకాంక్షల వెల్లువ

**- బెస్ట్ అవార్డు అందుకోవడం పట్ల హర్షం**

**- సన్మానించిన సంఘాలు ప్రతినిధులు, వ్యాపారులు...**



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..

తాండూరు, : తాండూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, ఎండీ ఎ బుయ్యని సరళా రెడ్డి దంపతులకు శుభాకాంక్షల వెల్లువ కొనసాగింది.

ఇటీవల ప్రైవేటు మీడియా సంస్థ ఆధ్వర్యంలో బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2025 కార్యక్రమంలో ఆర్బీఓఎల్ ప్యాక్టరీ ఎండీ బుయ్యని సరళా రెడ్డికి తెలుగు రాష్ట్రాల్లోనే సుస్థిరమైన వ్యాపారవేత్తగా బెస్ట్ ఎక్సలెన్స్ అవార్డ్ దక్కింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా బుయ్యని సరళా రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు.

ఇందులో భాగంగా మంగళవారం శ్రీనివాస్ రెడ్డి. సరళా రెడ్డి దంపతులను పలువురు సంఘాల ప్రతినిధులు, మహిళ నాయకులు, వ్యాపారులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గాజుల మాధవి కమలాకర్ సరళా రెడ్డికి బోకే అందించి సన్మానించారు.

అదేవిధంగా హిందూ ఉత్సవ సమితి తరుపున ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, కోశాధికారి రొంపల్లి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు గూళీ పరిమేశ్వర్ స్వామి, అధికార ప్రతినిధి పర్యాద రామకృష్ణ, సహ కార్యదర్శులుగా పరమతి వెంకటేశం(మిర్చి), మంతన్ గౌడ్ అశోక్, కుమార్ వాల్మీకీలు శ్రీనివాస్ రెడ్డి, సరళా రెడ్డి దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఫర్టిలైజర్ వ్యాపారి రవికుమార్, పోటీ మహరాజ్ దేవాలయ చైర్మన్ ప్రసాద్ గౌడ్, మహిళ సంఘాల ప్రతినిధులు దంపతులను కలిసి సన్మానించి శుభకాంక్షలు తెలిపారు..

## గ్రూప్-1 మెయిన్స్ పరీక్షపై హైకోర్టు సంచలన తీర్పు..!

**- మెయిన్స్ మెరిట్ లిస్టు రద్దు %-% తిరిగి పరీక్షలు నిర్వహించాల్సిందే**



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో అవకతవాలు జరిగాయని ఆరోపణలపై తెలంగాణ హైకోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించింది.

కొందరు అభ్యర్థులు వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, మెయిన్స్ పరీక్ష మెరిట్ లిస్టును రద్దు చేస్తూ, మళ్లీ మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

- హైకోర్టు కీలక వ్యాఖ్యలు:

"మెయిన్స్ పరీక్షలో అవకతవాలు స్పష్టంగా ఉన్నాయ"

"న్యాయం జరిగేలా పరీక్షను తిరిగి నిర్వహించాలి"

"ప్రతిభావంతుల హక్కులు కాపాడబడాలి"

- ప్రభావం :

హైకోర్టు తీర్పుతో తెలంగాణ సర్కార్‌కు పెద్ద షాక్ తగిలింది. కొత్తగా మెయిన్స్ పరీక్ష నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఇప్పటికే ఫలితాల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది అభ్యర్థులకు మళ్లీ పరీక్ష రాయాల్సి వచ్చే అవకాశం ఉంది.

- అభ్యర్థుల స్పందన:

"ఇది న్యాయం గెలిచిన తీర్పు. నిజమైన ప్రతిభ వెలుగులోకి వస్తుంది" %-% పిటిషనర్ అభ్యర్థులు

"ఇప్పటికే సంవత్సరాలు వృథా అయ్యాయి. మరోసారి పరీక్ష అంటే మాకు మళ్లీ కష్టమే" %-% ఇతర అభ్యర్థులు

# చంద్రవంచలో.. చిచ్చు..!.

## - గ్రామంలో అర్ధరాత్రి ఇరువర్గాల ఘర్షణ

**చంద్రవంచలో.. చిచ్చు..!.**

**- గ్రామంలో అర్ధరాత్రి ఇరువర్గాల ఘర్షణ**

**- అడ్డుకునేందుకు వెళ్లిన కానిస్టేబుల్‌కు గాయాలు**

**-%ఘర్షణ కారకులపై పోలీసులు సీరీయస్**

**- 15 నుంచి 20 మందిపై కేసుల నమోదు**

**- అసలేం జరిగిందంటే..?**



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..తాండూరు, : వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చంద్రవంచ గ్రామంలో ఇరువర్గాల మద్య చిచ్చు రేగింది. అర్ధరాత్రి వేళ ఇండ్లల్లోకి చొరబడి పరస్పర దాడులు చేసుకున్నారు. విషయం తెలుసుకుని అడ్డుకునేందుకు వెళ్లిన పోలీస్ కానిస్టేబుల్ గాయాలపాలయ్యాడు. సోమవారం అర్ధరాత్రి జరిగిన ఘటనను రూరల్ పోలీసులు చాలా సీరియస్‌గా తీసుకున్నారు. తాండూరు రూరల్ సీఐ నగేష్, కరణ్ కోట్ ఎస్ఐ రాథోడ్ వినోద్ తలెఇపిన వివరాల ప్రకారం.. చంద్రవంచ గ్రామంలో ఈనెల 6న వినాయక నిమజ్జన ఊరేగింపు నిర్వహించారు.

ఉత్సవ కమిటి సభ్యులు వినాయక విగ్రహాలను ట్రాక్టర్లలో ఉంచి నిమజ్జనానికి తరలించారు. గ్రామంలోని ఈశ్వరుని గుడి సమీపంలోని రాగానే గ్రామానికి చెందిన ఇరువర్గాలకు చెందిన ట్రాక్టర్లు ఎదురుపడ్డాయి. ఇందులో ఓ వర్గం వారు తమకు దారి వదిలితే ముందుకు వెళతామని కోరారు. ఇందుకు మరో వర్గం వారు అంగీకరించలేదు. దీంతో ఇరు వర్గాల మద్య మాటా మాటా పెరిగింది. అక్కడు ఉన్న గ్రామ పెద్దలు ఇరువర్గాలను సముదాయించారు. మరుసటి రోజు ఆదివారం కూడా ఇరువర్గాల మద్య గొడవలు లేకుండా రాజీ కుదిర్చారు. అయితే సోమవారం రాత్రి ఇరువర్గాల మద్య మళ్లీ గొడవ మొదలైంది. అర్ధరాత్రి వరకు అరుపులతో భయాందోళకు గురిచేశారు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. కరణ్ కోట్ పోలీస్‌స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేళ్లు బస్వరాజ్, శేఖర్‌లు విషయం తెలుసుకుని గ్రామానికి వెళ్లారు..అప్పటికే ఇరువర్గాల దాడులకు యత్నించుకుంటున్నారు. అడ్డుకునేందుకు వెళ్లిన కానిస్టేబుల్ బస్వరాజ్ తలకు గాయాలయ్యాయి. ఇదే దాడిలో గ్రామానికి చెందిన దస్తప్ప, మరికొందరు గాయాలపాలయ్యారు. కానిస్టేబుల్‌తో పాటు బాధితులను 108 సాయంతో చికిత్స నిమిత్తం తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. కానిస్టేబుల్ బస్వరాజ్ తలకు గాయాలు కావడంతో వైద్యులు కుట్లు వేశారు. అదేవిధంగా దస్తప్ప అనే వ్యక్తికి తీవ్ర రక్తస్రావం కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. అయితే కుటుంబీకులు తాండూరు పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

సీసీ కెమరాలో రికార్డు అయిన ఘర్షణ

మరోవైపు సోమవారం అర్ధరాత్రి గ్రామంలో జరిగిన ఘర్షణ వాతావరణం సీసీ కెమెరాలతో రికార్డు అయ్యింది. ఘర్షణకు ఆపేందుకు వచ్చిన ఇద్దరు కానిస్టేబుళ్లలలో శేఖర్ అనే కానిస్టేబుల్ కూడా ఘర్షణను వీడియో తీశారు. ఈ సంఘటనను తాండూరు రూరల్ సీఐ నగేష్ సీరియస్‌గా తీసుకున్నారు. సీఐ ఆదేశాలతో కరణ్ కోట్ ఎస్ఐ రాథోడ్ వినోద్ మంగళవారం చంద్రవంచ గ్రామాన్ని సందర్శించారు. ఘర్షణకు గల కారణాలు, కారుకుల గురించి ఆరా తీశారు. సీసీ కెమెరాల ఆధారంగా ఘర్షణ పడిన వారికి గుర్తించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్ధరాత్రి ఘర్షణకు దిగిన ఇరువర్గాలలో సుమారు 15 నుంచి 20 మందిపై కేసులు చేసినట్లు రూరల్ సీఐ నగేష్ వెల్లడించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని, చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోవైపు ఇరువర్గాల ఘర్షణ నేపథ్యంలో కరణ్ కోట్ పోలీసులు మంగళవారం బందోబస్తు నిర్వహించారు..

# బిర్యానీ అర్డర్‌కు బొద్దింక ఫ్రీ..!

**దుర్గా గ్రాండూర్యూ హొటల్‌లో నిర్వాకం..**

**% కస్టమర్ ఫిర్యాదుతో షాక్ ఇచ్చిన అధికారులు..**

**రూ. వేల జరిమాన విధించిన మున్సిపల్ అధికారులు.**



.సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..

తాండూరు, : బిర్యానీ ఆర్డర్ చేసిన కస్టమర్‌కు బిర్యానితో పాటు బొద్దింకను కూడా ఫ్రీగా వడ్డించారు. ఖంగుతిన్న కస్టమర్ హొటల్ నిర్వాకంపై అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాడు.

దీంతో అధికారులు హొటల్ యజమాన్యంకు భారీ జరిమానతో షాక్ ఇచ్చారు. ఈ సంఘటన తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్డు మార్గంలోని శ్రీ దుర్గా గ్రాండ్యూర్‌లో ఈ సంఘటన జరిగింది. మంగళవారం ఓ ఇద్దరు హొటల్‌కు వెళ్లారు. బిర్యానీ ఆర్డర్ చేసుకున్నారు. కాసేపటికి ఆర్డర్ చేసిన బిర్యాని వచ్చింది. తిందామనే సరికి అందులో బొద్దింక కనిపించింది. హొటల్ యజమాన్యంను ప్రశ్నించారు.

అనంతరం తాండూరు మున్సిపల్ కార్యాలయంకు వెళ్లి హొటల్ యజమాన్యంపై ఫిర్యాదు చేశారు. బిర్యానిలో బొద్దింకలు వచ్చాయని, హొటల్‌పై చర్యలు తీసుకోవాలని రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం మున్సిపల్ అధికారులు హొటల్‌ను తనిఖీ చేశారు. ఇంచార్జ్ శానిటరీ ఇనుస్పెక్టర్ వెంకటయ్య ఆధ్వర్యంలో జవాన్లు, సిబ్బంది హొటల్‌లో వంటగది, తినుబండారాల పాత్రలు, తదితర విభాగాలను పరిశీలించారు. అయితే బిర్యానిలో బొద్దింక వచ్చిందని కస్టమర్లు చేసిన ఫిర్యాదు మేరకు హొటల్ యజమాన్యంకు రూ. 25వేల జరిమాన విధించారు. మరోసారి ఇలాంటి ఫిర్యాదులు వస్తే హొటల్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మరోవైపు బిర్యానీ అర్డర్ చేసిన కస్టమర్లు కక్ష్య పూరితంగా ఇలా చేశారని యజమాన్యం ప్రతినిధులు కొట్టిపారేశారు.

## బోసాని బాలరాజు కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం








కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 9,సత్యమేవ జయతే ప్రతినిధి :- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారంలో భాగంగా మంగళవారం గాజులరామరం లోని ఏవీఎం హైస్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోసాని బాలరాజు కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ను మేడ్చల్ అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా,జిల్లా విద్యాధికారిణి విజయ కుమారి చేతల మీదుగా అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి, ఏ.వి. యం పాఠశాల డైరెక్టర్ బోసాని అనూష, మేడ్చల్ జిల్లా కోశాధికారి పరుశురాం గౌడ్, గండి మైసమ్మ అధ్యక్షులు ప్రవీణ్, కుత్బుల్లాపూర్ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి , గండి మైసమ్మ ప్రధాన కార్యదర్శి అంబదాస్, కోశాధికారి సంజయ్, మేడ్చల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ శ్రీకాంత్, కుత్బుల్లాపూర్ జాయింట్ సెక్రెటరీ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

బుధవారం 10 సెప్టెంబర్ 2025

# ఉమ్మడి నల్గొండ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులపై జలసౌధలో మంత్రుల సమావేశం

**- ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తి దిశగా కీలక నిర్ణయాలు %-% రైతులకు ఆశాజనక భవిష్యత్!**



సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : ఉమ్మడి నల్గొండ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై జలసౌధలో విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా శాసనసభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.
- ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ,
రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మన జిల్లాకు చెందిన వారు కావడం సానుకూల పరిణామమని అన్నారు.
పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు వేగవంతమవుతున్నాయని, 2005లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఒప్పించి ఎస్ఎల్బీసి టన్నెల్కు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు.
ప్రపంచంలోనే అతిపెద్ద ఇరిగేషన్ టన్నెల్ అయిన ఎస్ఎల్బీసి పూర్తయితే కృష్ణా నదిలో కేటాయించిన నీటిని గ్రావిటీ ద్వారా అందుకోవచ్చని తెలిపారు.
అయితే, గత పాలకులు రాజకీయ కారణాల వల్ల ఈ ప్రాజెక్టును దశాబ్దం పాటు పక్కన పెట్టారని విమర్శించారు.
2027 నాటికి ఎస్ఎల్బీసి ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని సీఎం, ఇరిగేషన్ మంత్రి ప్రకటించడం రైతులకు ఆశాజనకమని అన్నారు.
అదే విధంగా, సాగర్ బ్యాక్ వాటర్ విలువైన వనరని, చివరి వరకు నీరు అందేలా లైనింగ్ కోసం టెండర్లు పిలవడంపై ఇరిగేషన్ మంత్రికి రైతుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.
- బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్ పై మాట్లాడుతూ:
నార్కట్ పల్లి మండలంలో ఫ్లోరైడ్ ప్రభావం అధికంగా ఉండటంతో ఈ ప్రాజెక్టును చేపట్టామని,
రిటైర్డ్ ఇంజనీర్లతో పలు మార్లు చర్చించి, రిజర్వాయర్ ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.
ఉదయ సముద్రం డ్రింకింగ్ వాటర్ లెవెల్‌ను కాపాడుతూ, బ్రాహ్మణ వెల్లెంలకు రెగ్యులర్‌గా నీరు పంపాలని కోరారు.
కట్టంగూరు, మునుగోడు, నార్కట్ పల్లి మండలాల్లో వర్షాభావం వల్ల తాగునీరు, సాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయని, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు.
పంపులు సిద్ధంగా ఉన్నా అధికారులు సమయానికి చర్యలు తీసుకుని నీరు పంపించాలని సూచించారు.
అలాగే, అప్రోచ్ కెనాల్స్ పూర్తి చేసి దిగువన చెరువులు నింపే ప్రయత్నాలు జరుగుతున్నాయని, కొత్త ఆయకట్టు సృష్టించామని చెప్పారు. అయితే, ఇతర ప్రాజెక్టులన్నీ రివైజ్ టెండర్లతో ముందుకు వెళ్తున్నప్పటికీ, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్ మాత్రం ఇప్పటివరకు రివైజ్ టెండర్లను చూడలేదని విమర్శించారు.
రైతుల కోసం పైప్‌లైన్ ఏర్పాటుకు స్వయంగా 30 లక్షలు ఖర్చు చేశానని, ఈ ప్రాజెక్ట్ కోసం కనీసం ₹300 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.మొత్తం ఉమ్మడి జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడానికి సుమారు ₹3,000 కోట్లు అవసరమని, అందులో కనీసం 10% నిధులు కేటాయిస్తే రైతుల కలలు నిజమవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొని ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు.

## అక్రమ రవాణా రేషన్ బియ్యం స్వాధీనం %- % 250 క్వింటాళ్లు పట్టివేత



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : మునిపల్లి పోలీసులకు భారీగా అక్రమ రవాణా జరుగుతున్న రేషన్ బియ్యం దొరికింది. మునిపల్లి ఎస్ఐ రాజేశ్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం, విజయవాడ (ఆంధ్రప్రదేశ్) నుండి గుజరాత్‌కు రేషన్ బియ్యం తరలిస్తున్నట్టు సమాచారం రావడంతో, పోలీసులు కంకోల్ టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఒక లారీని ఆపి పరిశీలించగా, 250 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తుండగా పట్టుబడింది. లారీతో పాటు బియ్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు, డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## మునిపల్లి పోలీసుల విజయం %-% రేషన్ బియ్యం అక్రమ రవాణాపై గట్టి చర్యలు.

**లేబర్ %&% మైనింగ్ శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి గారు**



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని మంత్రి వివేక్ వెంకటస్వామి గారు తెలిపారు.
టామ్‌కామ్ సంస్థ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇచ్చి 18 మంది యువతను జర్మనీకి పంపిస్తున్నామని ప్రకటించారు.
టెన్త్, ఇంటర్ చదివిన విద్యార్థులకు కూడా ప్రత్యేక శిక్షణ ఇచ్చి విదేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని పేర్కొన్నారు.
స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా వేలాది మంది యువతకు భవిష్యత్తు వెలుగులు నింపడమే తమ సంకల్పమని చెప్పారు.
స్కాలర్‌షిప్ ద్వారా జర్మనీ వెళ్తున్న విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
- ఇరిగేషన్ ప్రాజెక్టులపై మంత్రి విమర్శలు
కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా ఫెయిల్డ్ ప్రాజెక్టు అని మేము పలుమార్లు చెప్పామని అన్నారు.
మల్లన్నసాగర్ ఒక పెద్ద కుంభకోణమని, కేటీఆర్ వ్యాఖ్యలు వాస్తవం కాదని స్పష్టం చేశారు.
మల్లన్నసాగర్‌కు ఎల్లంపల్లి నుంచే నీళ్లు వస్తున్నాయని, కేసీఆర్ ఫార్మ్ హౌస్ కోసమే కొండపోచమ్మ, మల్లన్నసాగర్ కట్టించారని ఆరోపించారు.
కమిషన్ల కోసమే ఈ ప్రాజెక్టులు కట్టబడ్డాయని విమర్శించారు. నిన్న సీఎం రేవంత్ రెడ్డి చేసిన భూమి పూజే అసలు ఒరిజినల్ ప్రాజెక్టు అని పేర్కొన్నారు.
ఇరిగేషన్ ప్రాజెక్టులపై కేటీఆర్‌కు అసలు అవగాహన లేదని, ఎప్పుడూ ఫారెన్ మ్యాన్‌లా మాట్లాడతారని అన్నారు.పాత ప్రాజెక్టుల ద్వారానే హైదరాబాద్‌కు నీళ్లు వస్తున్నాయని స్పష్టం చేశారు.


## లింగంపల్లి ఆశ్రమ పాఠశాల హాస్టల్ భవనం కుప్పకూలిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలోని టీ లింగంపల్లి ఆశ్రమ పాఠశాల హాస్టల్ భవనం కుప్పకూలిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గోడలు తడిసి కూలినట్టు సమాచారం. పాఠశాల నడుస్తున్న సమయంలోనే ఈ ప్రమాదం చోటుచేసుకోవడం ఆందోళన కలిగించినప్పటికీ అదృష్టవశాత్తు విద్యార్థుల ప్రాణనష్టం జరగలేదు.పాతకాలం నాటి భవనాల సామర్థ్యాన్ని పరీక్షించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడమే ఈ ఘటనకు ప్రధాన కారణమని స్పష్టమవుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హాస్టళ్ళలో శిథిలావస్థలో ఉన్న భవనాల జాబితా తయారు చేసి, వాటి సామర్థ్యాన్ని పరిశీలించి విద్యార్థుల భద్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే విద్యార్థులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలి.గాయపడిన ముగ్గురు విద్యార్థులు ప్రస్తుతం జహీరాబాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. వారికి మెరుగైన వైద్యం అందేలా హైదరాబాద్‌కు తక్షణమే తరలించాలని డిమాండ్ చేస్తున్నాను.
భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థుల ప్రాణ భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## క్యాన్సర్ డే కేర్ సెంటర్ల ఏర్పాటు సంతోషకరం

**మంత్రి దామోదర రాజనర్సింహ**



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : రాష్ట్ర వ్యాప్తంగా 34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేయడం సంతోషకరమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ నుండి అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ వైద్య ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను మంత్రి ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 బెడ్స్ సామర్థ్యంతో 34 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.క్యాన్సర్ నివారణలో నూరి దత్తాత్రేయ చేసిన సేవలు మరువలేనివని మంత్రి పేర్కొన్నారు. దత్తాత్రేయను ఆరోగ్య శాఖ సలహాదారుగా నియమించినట్లు వెల్లడించారు. రేడియేషన్ సెంటర్లు, మొబైల్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ సంకల్పమని, ప్రతి గ్రామంలో మొబైల్ క్యాన్సర్ సెంటర్లు పని చేస్తాయని ఆయన వివరించారు.జర్మనీ, జపాన్ వెళ్లే స్థాయిలో నర్సులు ఆలోచించాలని, రాబోయే కాలంలో క్యాన్సర్ కేసులు 70 శాతం పెరిగే అవకాశం ఉందని, అందుకే ముందస్తు స్క్రీనింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. నర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాషల్లో ట్రైనింగ్ ఇచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ముఖ్యంగా జపాన్, జర్మనీ భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉండాలని సూచించారు.ప్రతి ఏడాదికి సుమారు 3 వేలమంది నర్సులను మన రాష్ట్రం తీర్చిదిద్దుతోందని మంత్రి తెలిపారు. నర్సులు అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలను పొందేందుకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు.

# అంబేద్కర్ భావజాలం పథంలో బహుజనుల అభివృద్ధి నా లక్ష్యం



సత్యమేవ జయతే - వరంగల్ వరంగల్ : నేను వరంగల్ జిల్లా కాజీపేట గ్రామం, బాపూజీ నగర్ వీధిలో జన్మించాను. నా చిన్ననాటి నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచన విధానంతో ప్రభావితమయ్యాను. అంబేద్కర్ గారు చూపించిన మార్గం బహుజనుల అభివృద్ధికి దారితీయనని, బహుజనుల అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమని నా నమ్మకం.
ఒక బస్తీ నుండి విద్యను కొనసాగించి, డిప్లమా చదువు పూర్తిచేసుకున్న తర్వాత, హైదరాబాద్ చేరుకున్నాను. అక్కడే నా రాజకీయ %-% సామాజిక జీవన ప్రస్థానం తెలంగాణ ఉద్యమం ద్వారా మొదలైంది. 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో సక్రియంగా పాల్గొన్నాను. చిన్న రాష్ట్రాల ద్వారానే బహుజనులకు న్యాయం జరుగుతుందని విశ్వసించి, ఆర్టికల్ 3 ఆధారంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటునకు గళమెత్తాను.
- తెలంగాణ ఉద్యమంలో నా పాత్ర
2007లో నా సోదరుడు బైరి రమేష్ గారి మార్గదర్శకత్వంలో, అద్దంకి దయాకర్ గారు స్థాపించిన తెలంగాణ మాల మహానాడులో చేరాను. 2009 నుండి 2014 వరకు పూర్తి స్థాయిలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, అనేక పోరాటాల్లో ముందుండాను.
- రాష్ట్రపతి, ప్రధానమంత్రి గారిని కలిసిన సందర్భాలు
- హైదరాబాదులో టిడిపి ఆఫీస్ ముట్టడి
- ఢిల్లీలో సోనియా గాంధీ నివాసం ముట్టడి
- తెలంగాణ కోసం జరిగిన ఆందోళనల్లో, సమరాల్లో నేరుగా పాల్గొనడం
- ఇలాంటి ఎన్నో సంఘటనల్లో నా సహకారం, నా కృషి కొనసాగింది.
- తెలంగాణ ఏర్పడిన తర్వాత
2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా, ఉద్యమకారులకీ, బహుజనులకీ ఎటువంటి న్యాయం జరగలేదని గమనించి, 2019లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరంను స్థాపించాను. ఈ ఫోరం ద్వారా ఉద్యమ సమయంలో ప్రాణత్యాగం చేసిన, ఉద్యోగాలు కోల్పోయిన, నష్టపోయిన నిజమైన తెలంగాణ ఉద్యమకారుల కోసం నిరంతరం కృషి చేస్తున్నాను.2023లో తెలంగాణ ఉద్యమకారుల సమస్యల కమిటీను స్థాపించి, ఉద్యమకారుల అన్యాయాన్ని వెలుగులోకి తేవడానికి, బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలబడి, కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపాను. కానీ దురదృష్టవశాత్తు, గత ప్రభుత్వం గానీ, ప్రస్తుత ప్రభుత్వం గానీ ఉద్యమకారుల సమస్యలను పట్టించుకోలేదు. ఇది నిజమైన ఉద్యమకారుల హక్కుల పట్ల విస్మరణగా మిగిలింది.
- రాజకీయ ప్రస్థానం
2018లో రెడ్డిమల్ల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఆర్పిఐ (%ఆ) - % రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అత్వలే)లో చేరాను. అప్పటి నుండి ఈనాటివరకు తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూ, మాల జాతి నిర్మాణంలో, బహుజనుల శక్తీకరణలో కీలక పాత్ర పోషిస్తున్నాను.
రాబోయే రోజుల్లో నేను పూర్తి స్థాయిలో జాతి నిర్మాణంలో, ఆర్పిఐ పార్టీ బలపరచడంలో పనిచేయాలని నిర్ణయించుకున్నాను. డాక్టర్ అంబేద్కర్ గారి భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లడంలో, బహుజనుల హక్కుల కోసం పోరాడడంలో ఎప్పటికీ వెనకడుగు వేయను.
- పార్టీ బాధ్యతలు
నా పోరాటాలను గమనించిన నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ స్వామి గారు, నాకు ఆర్పిఐ పార్టీలో సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించారు.
ఈ సందర్భంలో సహకరించిన రెడ్డిమల్ల శ్రీనన్న గారికి, జేరిపోతుల శ్రావణ్ కుమార్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.
రాందాస్ అత్వలే గారి, వెంకట్ స్వామి గారి ఆశీస్సులతో, నేను బహుజనుల అభివృద్ధి కోసం, ఆర్పిఐ పార్టీ అభివృద్ధి కోసం నిస్వార్థంగా కృషి చేస్తానని ప్రజలకు తెలియజేస్తున్నాను.
- నా ప్రతిజ్ఞ
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి కలల సమాజ నిర్మాణం సాధించడమే నా లక్ష్యం.
బహుజనుల హక్కులు, ఉద్యమకారుల న్యాయం, సామాజిక సమానత్వం సాధించే వరకు నా పోరాటం కొనసాగుతుంది. జై భీమ్ %-% జై మాల

# సంగారెడ్డి జిల్లా ప్రైవేటు హాస్పిటల్స్ అదనపు ఫీజుల దోపిడీ: నిరుపేదలకు అందని సరైన వైద్యం



సత్యమేవ జయతే - సంగారెడ్డి
సంగారెడ్డి: జిల్లాలో రోజురోజుకి పెరుగుతున్న ప్రైవేటు హాస్పిటల్స్ సమస్య ప్రజల ఆరోగ్యంపై నేరుగా ప్రభావం చూపుతోంది. అధిక సంఖ్యలోని ప్రైవేటు ఆసుపత్రులు, అదనపు ఫీజులు వసూలు చేసి, నిరుపేద ప్రజలకు సరిగ్గా వైద్య సేవలందకపోవడం అనేక సమస్యలకు దారి తీస్తోంది.
ప్రత్యేకంగా, క్రొత్త హాస్పిటల్స్ సంఖ్య పెరగడం వలన నిరుపేదలు, మధ్యతరగతి వర్గ ప్రజలు తగిన రుతువైన వైద్యం పొందడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
ప్రభుత్వ నిర్లక్ష్యంగా ఉండటం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు పరిమితంగా ఉండటం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేసింది.
స్థానిక నివాసులు మాట్లాడుతూ, "ప్రైవేటు హాస్పిటల్స్ ఫీజులు ఎల్లప్పుడూ పెరుగుతూ పోతున్నాయి. చిన్న చిన్న పరీక్షలకూ పలు రెంట్లు అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారు. సరైన వైద్యం కోసం ఇప్పుడు తక్కువ ఆదాయం గల కుటుంబాలు ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడే అవకాశం చాలా తక్కువ" అని అన్నారు.
వైద్య నిపుణులు సూచిస్తున్నారు, "ప్రభుత్వం పేదలు, నిరుపేదలకు అందుబాటులో ఉండే వైద్య సేవలను బలోపేతం చేయాలి. ప్రైవేటు ఆసుపత్రులు అదనపు ఫీజులు వసూలు చేయకుండా నియంత్రణ విధించాలి" అని అన్నారు.
ప్రజాసేవా సంఘాలు, స్థానిక నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి పెడుతున్నారు. "ప్రైవేటు హాస్పిటల్స్ చార్జీలను కుదించడం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. అలా లేకపోతే నిరుపేదలకు సరిగా వైద్యం అందడం అసాధ్యం" అని వారు హెచ్చరించారు.సంగారెడ్డి జిల్లా ఆరోగ్య రంగంలో ఈ సమస్యను పరిష్కరించడానికి స్థానిక స్థాయిలో ఒక విస్తృతమైన సమీక్ష, నియంత్రణ విధానాలు తక్షణం ప్రారంభించాల్సిన అవసరం ఉంది.

## సైదాపూర్‌లో ఉద్రిక్తత.. కాంగ్రెస్, బీజేపీ పోటా పోటీ ధర్నాలు



సత్యమేవ జయతే - కరీంనగర్
కరీంనగర్ : కరీంనగర్ జిల్లా సైదాపూర్‌లో యూరియా కొరతకు మీరంటే మీరే కారణమని కాంగ్రెస్, బీజేపీలు పోటాపోటీ ధర్నాలు చేశారు. మొదట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యూరియా కొరతకు బీజేపీ పార్టీనే కారణమని కొత్త బస్టాండ్ వద్ద ధర్నా, రాస్తారోకో చేశారు. ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. రాష్ట్రానికి సరిపడా యూరియా అందించాలని కోరారు.
అనంతరం బీజేపీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి బీజేపీ నాయకులు ర్యాలీగా కొత్త బస్టాండ్‌కు వెళ్లి ధర్నా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు బీజేపీ నాయకులకు తీవ్ర వాగ్వి వాదం జరిగింది. తోపులాటలో బీజేపీ నియోజకవర్గం కన్వీనర్ గురాల లక్ష్మా రెడ్డి, కార్యకర్త రఘుకు గాయాలయ్యాయి. తీవ్ర ఉద్రిక్తత నడుమ సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను తగులబెట్టారు.

ఎడిటోరియల్

# అన్యాయాన్ని ఎదిరించిన సిరా

కాళోజీ తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమ ప్రతిధ్వనిగా కొనియాడబడతాడు. ఆయన రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. కవిత్వం రాసిన ప్రజాకవి. హక్కులడిగిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాది. మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి కాళోజీ. పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజీ. నిజాం దమననీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం ఎత్తాడు. ఆయన 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు. ఆయన జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించింది. ప్రజాకవి రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజీ సెప్టెంబరు 9, 1914 'కాళోజీ నారాయణరావు లేదా కాళోజీ లేదా కాళన్న'గా సుపరిచితులు.

1914, సెప్టెంబరు 9న (కర్ణాటక) రాష్ట్రం, బీజాపూర్ జిల్లా లోని రట్టిహళ్లి గ్రామంలో జన్మించాడు. తల్లి రమాబాయమ్మ, కన్నడిగుల ఆడపడుచు. తండ్రి కాళోజీ రంగారావు మహారాష్ట్రీయుడు. కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయితగా ప్రఖ్యాతిగాంచాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం రాయడంలో కాళోజీ దిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తి గడించాడు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం ఆయన గేయాల్లో రూపుకడతాయి. బీజాపూర్ నుంచి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజీ కుటుంబం మడికొండలో స్థిరపడింది. ప్రాథమిక విద్యానంతరం హైదరాబాదు పాతబస్తీలోని చౌమహల్ న్యాయపాఠశాలలో కొంతకాలం చదివిన కాళోజీ, తరువాత సిటీ కాలేజీలోనూ, హన్మకొండలోని కాలేజియేట్ ఉన్నత పాఠశాలలోనూ చదువు కొనసాగించి మెట్రిక్యులేషను పూర్తిచేశాడు. 1939లో హైదరాబాదులో ఉన్నత న్యాయస్థానానికి అనుబంధంగా ఉన్న న్యాయ కళాశాల నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందాడు. 1930 నుంచే కాళోజీ గ్రంథాలయోద్యమంలో ఎంతో చురుగ్గా పాల్గొన్నాడు. తెలంగాణలోని ప్రతీ గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25 సంవత్సరాల వయసులో జైలుశిక్ష అనుభవించాడు. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణారావు, పి.వి.నరసింహారావు వంటి వారితో కలిసి కాళోజీ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి వరంగల్లులో గణపతి ఉత్సవాలు నిర్వహించాడు.

# కృత్రిమ మేధతో 'న్యాయం' జరిగేనా!



%ప్రపంచంలో ఎఐ విస్తరిస్తోంది. ప్రతి రంగంలోనూ వేగంగా వ్యాప్తిచెందుతోంది. దాన్ని అందిపుచ్చుకున్నవారు వేగంగా దూసుకెళ్తారు. లేకపోతే ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని సర్వేలు ఘోషిస్తున్నాయి. ఎఐ, రోబోలు ఏ రంగంలో వచ్చినా కూడా న్యాయ వ్యవస్థలో కూడా వస్తాయా?, చట్టాలు ఉన్నది ఉన్నట్టుగా తీర్పులు చెప్పగలవా? గత వారం రోజుల నుంచి ఓ వార్త ప్రచారంలో ఉంది. అదే ఇండియాలోని న్యాయ వ్యవస్థలో కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని ప్రవేశపెట్టాలని, పెడుతున్నారని. దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నుంచి రాలేదు. కానీ, చర్చ మాత్రం జరుగుతోంది. మొదట జిల్లా కోర్టుల్లో న్యాయవాదులకు ఎఐ మీద ట్రైనింగ్ ఇప్పించి ఆ తర్వాత వివిధ దశల్లో కింది కోర్టులు, పైకోర్టుల వరకు దీన్ని విస్తరిస్తారనే వాదన ఉంది.

చిన్న చిన్న కేసులను ఎఐ ద్వారా పరిష్కరించి, పరిశీలించవచ్చనే అభిప్రాయంలో ఉన్నట్టు కనిపిస్తోంది. భారతదేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగంలో ఓ ముఖ్యమైన పాయింట్ ఉంది. 'మూడో దశ ఈ కోర్టు ప్రాజెక్టు కూడా అప్రూవ్ అయింది. మనం మరింత టెక్నాలజీ దిశగా వెళు తున్నాం. దీంట్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్ లాంటిని వినియోగిస్తాం. పెండింగ్ కేసులు, కొన్నిసార్లు భవిష్యత్తులో తలెత్తబోయే కేసులను కూడా మనం అంచనా వేయగలం. ఈ టెక్నాలజీ పోలీస్, ఫోరెన్సిక్, జైళ్లు, కోర్టుల్లో ప్రవేశపెడుతున్నాం. దీనివల్ల వారి పని వేగం పెరుగుతుంది. మనం భవిష్యత్ తరాలకు సరిపడే విధంగా న్యాయ వ్యవస్థను తీర్చిదిద్దబోతున్నాం' అని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. కొన్ని కొన్ని నివేదికల ప్రకారం భారతదేశంలో సుమారు 5.38 కోట్ల పెండింగ్ కేసులు ఉన్నాయి. ఆ కేసులు పెండింగ్‌లో ఉన్నాయంటే దానికి కారణం జడ్జీలు మాత్రమే కాదు. లాయర్లు, కొన్నిసార్లు నిందితులు కూడా కారణమే.

ఇప్పుడు ఎఐని న్యాయ వ్యవస్థలోకి ప్రవేశపెట్టడం ద్వారా రోబో జడ్జిలను తీసుకొస్తే కేసులన్నీ వెంటనే పరిష్కారం అయిపోతాయా? వాయిదాలమీద వాయిదాలు వేసుకుంటూపోయే వ్యవస్థలో త్వరితగతిన కేసులు పరిష్కారం అయ్యేనా? ముఖ్యంగా రాజకీయ నేతలు, మతపరమైన అంశాలు ముడిపడిన కేసుల విషయంలో ఎఐ, రోబో జడ్జిలు తీర్పులు ఇవ్వగలవా?.

సత్వర న్యాయం అనేది జరుగుతుందో లేదో కానీ.. కొన్ని మంచి అంశాలు మాత్రం కచ్చితంగా ఉన్నాయి. టెక్నాలజీ పెరిగిపోతున్న యుగంలో మనం కూడా దానితోపాటు ముందుకు పరుగెత్తక తప్పదు. ఇలాంటి సమయంలో కోట్లాది కేసులు పెండింగ్‌లో ఉన్న న్యాయ వ్యవస్థలో కూడా ఎఐ వినియోగం వల్ల కొంత మేలు జరిగే అవకాశం లేకపోలేదు. సత్వర న్యాయం: పెద్ద కేసులు కాకపోయినా, రెగ్యులర్‌గా వచ్చే కేసులు, ఎప్పుడూ వచ్చే ఒకే రకమైన కేసులను ఫాస్ట్ ట్రాక్ చేయడంలో ఎఐ ఉపయోగపడుతుంది. పారదర్శకత: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేదానికి ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అనేది ఉండదు. కేవలం ట్రైన్ చేయబడిన అంశాల మీద ఆధారపడి పనిచేస్తుంది. దీని వల్ల మన, తన అనే భేదం ఉండదు. ఒకే రకమైన కేసుల్లో ఒకే రకమైన తీర్పులను ఇవ్వడానికి సూచనలిస్తుంది. అది పేదలైనా? పెద్దలైనా?. తద్వారా తీర్పుల్లో పారదర్శకత వస్తుంది. జడ్జిలపై పనిభారం తగ్గుతుంది, జడ్జీలు రెగ్యులర్‌గా చేసే పనులు (కొన్ని వేలపేజీల చార్జిషీట్‌లు చదవడం, సాక్షుల వాంగ్మూలాలు పదే పదే చూడాల్సి రావడం) కొంత సులువు అయిపోతాయి. చాలా వరకు పని ఎఐ చేసేయడం వల్ల జడ్జీలు త్వరితగతిన తీర్పులు ఇవ్వగలరు. కోర్టు అంటే కంప్యూటర్ కాదు. రెండు రెళ్లు నాలుగు అని చెప్పడానికీ న్యాయమూర్తులు మానవత్వం చూపిస్తుంటారు. ఆ కేసు సందర్భాన్ని బట్టి మానవతా కోణంలో చూడాల్సి ఉంటుంది. అలాగే, నైతిక విలువలు కూడా ముఖ్యం. ఎఐ ద్వారా తీర్పులు ఇస్తే ఇలాంటివేవీ మనకు కనిపించవు.

ఎఐ దేవుడు కాదు. ఎఐ అనేది కూడా మనిషి చేసిన ఒక టెక్నాలజీ. ఆ ఎఐని ఎలా ట్రైన్ చేశామనేది కూడా ముఖ్యం. ఒక వర్గానికి అనుకూలంగా ఉండేలా ఎఐని ట్రెయిన్ చేస్తే అది ఆ వర్గానికి అనుకూలంగానే అభిప్రాయాలు చెప్పే ప్రమాదం ఉంటుంది. కోర్టు తీర్పుల్లో ఇలాంటివి చూసుకోకపోతే పెను ప్రమాదానికి దారి తీస్తుంది. కోర్టు తీర్పుల్లో ముఖ్యమైనది రీజనింగ్. ఏ కారణాల వల్ల, ఏయే అంశాలను బేరీజు వేసుకుని.. తాము ఈ తీర్పు చెబుతున్నామనేది న్యాయమూర్తులు ఆ తీర్పు కాపీలో చెబుతారు. దాని వల్ల న్యాయవాదులు, కక్షిదారులకు క్లియర్‌గా అర్థం అవుతుంది. వారు పైకోర్టుకు వెళ్లాలనుకుంటే దీన్ని వారు సవాల్ చేయడానికి సులువు అవుతుంది. ఏ కొత్త టెక్నాలజీలో అయినా సమస్యలు, సవాళ్లు ఉంటాయి.

మరీ ముఖ్యంగా న్యాయ వ్యవస్థ లాంటి చోట ఎఐని నమ్ముకుంటే న్యాయం జరగాల్సిన చోట అన్యాయం జరుగుతుందేమో అనే భయం కూడా ఉంటుంది. మనం ఇక్కడో ఉదాహరణ చెప్పుకోవాలి. కొన్ని దశాబ్దాల క్రితం కంప్యూటర్లు వచ్చిన కొత్తలో వర్క్ లోడ్‌ను మేనేజ్ చేయడానికి కంప్యూటర్లు తీసుకోవాలని కొన్ని బ్యాంకులు భావించాయి. అయితే, దీన్ని అప్పటి ఉద్యోగులు అత్యంత తీవ్రంగా వ్యతిరేకించారు. కంప్యూటర్లు తప్పులు చేస్తాయని.. వాటి వల్ల సమస్యలు వస్తాయని, తమకు ఉద్యోగ భద్రత ఉండదని చాలా ఆందోళనలు కూడా చేశారు. కానీ ఇప్పుడు 2025లో కంప్యూటర్ లేని బ్యాంక్ లేదు. అలాగే, తొలి నాళ్లలో కొన్ని సవాళ్లను జడ్జీలు ఎదుర్కోవాల్సి రావొచ్చు. కానీ భవిష్యత్తులో అది సమస్యలను తక్కువ చేసుకుంటూ వెళ్తుంది. ఏదేమైనా ఇప్పటికిప్పుడు కోర్టుల్లో ఎఐ అనేది అంత సులువైన వ్యవహారం కాదు. కానీ, 5 కోట్లకు పైగా ఉన్న పెండింగ్ కేసులు 10 కోట్లకు పెరగకుండా ఉండాలంటే కచ్చితంగా ఒక చరిత్రాత్మక, సంచలనాత్మక నిర్ణయం తీసుకోవాలి.

# వీడని మత్తుతో యువత చిత్తు



%ఒకప్పుడు మాదకద్రవ్యాలు ఖండాలు దాటి వచ్చేవి. కొలంబియా, మెక్సికో, నైజీరియా వంటి దేశాలు మత్తు మందులకు కేంద్రాలుగా ఉంటూ, పోలీసుల కళ్లు గప్పి ఇతర దేశాలకు అతి కష్టంపై రవాణా చేసేవి. కొన్నాళ్ల క్రితం వరకూ వీటి వాడకం అమెరికావంటి అభివృద్ధి చెందిన దేశాల్లోనే ఎక్కువగా ఉండేది. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన కారణంగా ఇప్పుడు మత్తుమందులు దేశదేశాలకూ రవాణా అవుతున్నాయి. అవి పల్లెటూళ్లకు సైతం అందుబాటులోకి వచ్చాయన్నా, వాటి తయారీ ఒక కుటీర పరిశ్రమగా మారిపోయిందన్నా అతిశయోక్తి ఏమాత్రం లేదు. గంజాయి మాట అలా ఉంచితే ప్రమాదకరమైన హెరాయిన్, కొకైన్ తదితర మాదకద్రవ్యాలను గుట్టుచప్పుడు కాకుండా ఇళ్లసమూహాల మధ్యే దర్జాగా తయారు చేస్తున్నారు. జనసాంద్రత అధికంగా గల ఆసియా దేశాలకు మత్తుమందులను విస్తరించి, పేదలను సైతం వాటికి బానిసలను చేసి, సొమ్ము చేసుకునేందుకు డ్రగ్ స్మగ్లర్లు తెగబడుతున్నారు.

ఈ నేపథ్యంలో హైదరాబాద్ శివార్లలోని చర్లపల్లి పారిశ్రామికవాడలో మత్తుమందులు తయారు చేస్తున్న ఓ ఫ్యాక్టరీ గుట్టురట్టు కావడం ఆందోళనకు గురిచేస్తోంది. ఈ స్థావరంలో అత్యవసర మందుల తయారీ పేరిట ప్రమాదకరమైన మెఫెడ్రోన్ అనే మత్తుమందును టన్నుల కొలదీ తయారు చేస్తున్నారన్న విషయం తెలుసుకుని, సభ్యసమాజం ముక్కున వేలేసుకుంది. మత్తు మందులపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూ, ఎక్కడికక్కడ స్మగ్లర్ల ఆటకట్టిస్తున్నప్పటికీ జంకూగొంకూ లేకుండా ఇలా మత్తుమందుల తయారీకి ఏకంగా ఓ ఫ్యాక్టరీనే పెట్టడం స్మగ్లర్ల బరితెగింపునకు నిదర్శనం. మున్నెన్నడూ లేని విధంగా రాష్ట్ర పోలీసులు మాదకద్రవ్యాల సరఫరా, వాడకాన్ని తుదముట్టించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. ప్రాంతీయ నార్కొటిక్ నియంత్రణ కేంద్రాల ఏర్పాటుతోపాటు నగరంలోనే ప్రత్యేక పోలీస్ స్టేషన్లను సైతం ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

అంతేకాదు, యాంటీ నార్కొటిక్ బ్యూరోకు తోడుగా ప్రభుత్వం ఇటీవల ఈగల్ విభాగాన్ని సైతం ప్రారంభించి హ్యూమన్, టెక్నికల్ ఇంటలిజెన్స్ సాయంతో సరఫరాదారులు, వినియోగదారుల భరతం పడుతోంది. అయినప్పటికీ రోజూ పదుల సంఖ్యలో మాదకద్రవ్యాల కేసులు బయటపడుతూండటాన్ని బట్టి, ఈ మత్తుమందులకు జనం ఎంతగా అలవాటు పడుతున్నారో అర్థమవుతుంది. నిరక్షరాస్యులే ఇలాంటి మత్తుమందులకు అలవాటు పడతారన్న అపోహను తుడిచిపెడుతూ వైద్యవిద్యార్థులు సైతం గంజాయితోపాటు ఖరీదైన మత్తుమందులను వినియోగిస్తున్నట్లు తాజాగా వెలుగుచూసిన అనేక దృష్టాంతాలు రుజువు చేస్తున్నాయి. ఉస్మానియా ఆస్పత్రిలో గంజాయికి అలవాటు పడిన కొందరు జూనియర్ డాక్టర్లను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. మాదకద్రవ్యాల దురలవాటుకు యువత బాగా అలవాటుపడుతోంది. మత్తుమందుల విక్రేతలు చిన్నారులను సైతం వదలడం లేదు. పాఠశాలల పరిసర ప్రాంతాల్లో మత్తుమందులతో తయారు చేసిన చాక్లెట్లను విక్రయిస్తూ వారిని ఈ దురలవాటుకు బానిసలను చేస్తున్నారు. ఈ విషయం పసిగట్టిన రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, విద్యార్థులలోనే కొందరిని వాలంటీర్లుగా నియమించి, పిల్లలను ఈ వ్యసనంనుంచి దూరంగా ఉంచేందుకు ప్రయత్నిస్తోంది.

దేశంలో డ్రగ్స్ వినియోగంపై ఆరేళ్ల క్రితం సామాజిక, న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఓ సర్వేలో జనాభాలో 14 శాతం మంది మద్యపానానికి, 2.8 శాతం మంది గంజాయికి అలవాటు పడినట్లు తేలింది. అలాగే ఉత్తరప్రదేశ్, బీహార్, కేరళ, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలలో గంజాయి వినియోగదారులు ఎక్కువమంది ఉన్నట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మత్తుమందుల విక్రేతల నడుం విరిచేందుకు 'నషా ముక్త్ భారత్' పేరిట అప్పట్లోనే ఒక కార్యాచరణ ప్రణాళికను రచించింది. దేశవ్యాప్తంగా డ్రగ్స్ లభ్యత అధికంగా ఉన్న 272 జిల్లాలను గుర్తించి, వాటికి మత్తుమందులనుంచి విముక్తి కల్పించాలని సంకల్పించింది. అయితే ఆచరణలో ఈ పథకం డీలా పడిన కారణంగానే చర్లపల్లి సంఘటనల్లాంటివి వెలుగు చూస్తున్నాయి. తెలంగాణ, మహారాష్ట్ర తదితర కొన్ని రాష్ట్రాలు మాదక ద్రవ్యాల భరతం పట్టేందుకు పటిష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తున్నాయి. వీటికి ఇతర రాష్ట్రాలతోపాటు కేంద్రప్రభుత్వ సహకారం కూడా ఎంతో అవసరం. ఒక రాష్ట్రంలో ఆంక్షలు ఎక్కువైతే, మరో రాష్ట్రానికి వలస పోయి, అక్కడ తమ అక్రమ వ్యాపారాలను కొనసాగిస్తున్న డ్రగ్స్ విక్రేతల ఆటకట్టించాలంటే అన్ని రాష్ట్రాలూ కలసికట్టుగా యుద్ధం ప్రకటించడమొక్కటే మార్గం. ఇందుకు నాయకత్వం వహించివలసింది కేంద్రమే. కేంద్రప్రభుత్వ సారథ్యంలో రాష్ట్రాలన్నీ కలసికట్టుగా దండెత్తకపోతే ఈ మత్తుమందుల మహమ్మారిని అంతమొందించడం కష్టసాధ్యమే.

సత్యమేవ జయతే

బుధవారం 10 సెప్టెంబర్ 2025

# సోషల్ మీడియాపై నిషేధం తర్వాత నిరసనలు














చాలా చోట్ల కర్ఫ్యూ విధించారు, సైన్యం కూడా వీధుల్లో ఉంది, భారీ ఘర్షణలు జరిగాయి. అయినప్పటికీ, నిరసనకారులు వెనక్కి తగ్గలేదు. కొంతమంది ప్రాణాలు కోల్పోయారని తెలిసిన తర్వాత కూడా నిరసనలు కొనసాగుతున్నాయి" అని ఆయన అన్నారు.తమను తాము 'జెన్ జీ'గా పిలసోమవారం ఉదయం కఠ్మాండూలోని సింహ్ దర్బార్ దగ్గరకు వేలాది మంది నిరసనకారులు చేరుకున్నారు. అక్కడి నుంచి న్యూ బనేశ్వర్‌లోని పార్లమెంట్ భవనం వైపు ప్రదర్శనగా వెళ్లారు.కొంతమంది నిరసనకారులు బారికేడ్లను దాటి పార్లమెంట్ భవన సముదాయంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించారని, ఈ సమయంలో ఘర్షణలు చెలరేగడంతో బలగాలను ప్రయోగించారని బీబీసీ ప్రతినిధి కేశవ్ కొయిరాలా చెప్పారు.

రాష్ట్రపతి భవన్, శీతల్ నివాస్, నారాయణ్ దర్బార్ మ్యూజియం, ప్రధాన మంత్రి నివాసం పార్లమెంట్ హౌస్ చుట్టూ రాత్రి 10 గంటల వరకు కర్ఫ్యూ ఉంటుంది. నిరసనకారులు, నిషేధాజ్ఞలను ఉల్లంఘిస్తున్నారని ఓ ప్రతినిధి తెలిపారు.కర్ఫ్యూ పొడిగింపు ప్రకటన వెలువడిన వెంటనే, నేపాల్ సైన్యాన్ని వీధుల్లో మోహరించారు. "లిఖితపూర్వక ఆదేశాలు అందిన తర్వాత, శాంతి భద్రతల పరిరక్షణ చర్యల్లో భాగంగా ఒక చిన్న సైనిక దళాన్ని పంపాం" అని నేపాల్ ఆర్మీ ప్రతినిధి అసిస్టెంట్ జనరల్ రాజారామ్ బస్నెత్ అన్నారు.కొంతమంది నిరసనకారులు పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించారని అధికారులు తెలిపారు. ఈ సమయంలో హింస జరిగినట్టు సమాచారం అందుతోంది. గాయపడిన చాలామందిని ఆసుపత్రికి నేపాల్ నుంచి వస్తున్న ఫోటోలు, వీడియోల్లో వేలాది మంది నిరసనకారులు కనిపిస్తున్నారు. "ఇక్కడ భూకంపాలు రావాల్సిన పనిలేదు, నేపాల్ నిత్యం అవినీతితో వణికిపోతోంది" అని రాసి ఉన్న బ్యానర్‌ను నిరసనలో పాల్గొన్న ఒక విద్యార్థి పట్టుకుని ఉన్నారు.యువత అవినీతికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. నేపాల్‌లో రాచరికాన్ని పునరుద్ధరించాలని కోరుతూ కొన్ని నెలల కిందట ఒక ఉద్యమం జరిగింది. ఆ సమయంలో కూడా నిరసనకారులు వ్యవస్థలో ప్రబలంగా అవినీతి పేరుకపోయిందన్న ఆరోపణలు చేశారు.నేపాల్ ప్రభుత్వం గత వారం 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను నిషేధించింది. వీటిలో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి ప్రముఖ సోషల్ మీడియా, దేశంలోని చట్టాలను పాటించడానికి, స్థానిక కార్యాలయాలను తెరవడానికి, గ్రీవెన్స్ అధికారులను నియమించడానికి సోషల్ మీడియా కంపెనీలకు వారం సమయం ఇచ్చామని ప్రభుత్వం చెబుతోంది.

చైనా సోషల్ మీడియా కంపెనీ టిక్‌టాక్ ఈ షరతులను సకాలంలో పాటించిందని, దీంతో టిక్‌టాక్‌ను నిషేధించలేదని తెలిపింది.సోషల్ మీడియా వెబ్‌సైట్లపై నిషేధం తర్వాత యువత నిరసనలకు పిలుపునిచ్చారు.టిక్‌టాక్ ప్రస్తుతం నేపాల్‌లో ట్రెండింగ్‌లో ఉంది. నిర్వాహకులు టిక్‌టాక్‌లో అనేక వీడియోలను షేర్ చేసి, నిరసనలో చేరాలని యువతకు విజ్ఞప్తి చేశారు.టిక్‌టాక్‌లో 'నెపో బేబీ' ట్రెండ్ కూడా ప్రారంభమైంది. ఇందులో రాజకీయ నాయకుల పిల్లల విలాసవంతమైన జీవితానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేశారు. రాజకీయ నాయకులు తమ పిల్లలకు ప్రయోజనం చేకూరుస్తున్నారు గానీ దేశం కోసం పని చేయడం లేదని నిరసనకారులు ఆరోపించారు.నేపాల్‌లోని మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజల కష్టతరమైన జీవితాలను, నాయకుల సౌకర్యవంతమైన జీవితాలను పోలుస్తూ కూడా అనేక వీడియోలు కనిపిస్తున్నాయి.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై గత గురువారం(సెప్టెంబరు 4) నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించింది. అప్పటి నుంచి, యువత దీనికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. నేపాల్ పోలీసులు కఠ్మాండూలోనే కాకుండా దేశంలోని అనేక ప్రాంతాలపై కూడా నిఘా పెట్టారు.

సోమవారం ఉదయం నుంచి కఠ్మాండూతో పాటు అనేక ప్రధాన నగరాల్లో ప్రదర్శనలు జరుగుతున్నాయని పోలీసు ప్రతినిధి వినోద్ ఘిమిరే చెప్పారు."కఠ్మాండూలోనే కాకుండా అనేక ఇతర నగరాల్లో కూడా నిరసనలు జరుగుతున్నాయి. పోలీసు బలగాలు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాయి. శాంతిభద్రతలను పరిరక్షించేందుకు వీలుగా అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని ఒక ప్రణాళిక రూపొందించామని, బలగాలను మోహరించాం" అని ఘిమిరే నేపాలీతో అన్నారు.నేపాల్‌లో రాజకీయ సంక్షోభం మరింత ముదిరింది. ప్రధాని కేపీ శర్మ ఓలీ రాజీనామా తర్వాత ఆందోళనలు ఉధృతమయ్యాయి.

మంగళవారం మధ్యాహ్నం పార్లమెంట్ ఆవరణలో ప్రవేశించిన నిరసనకారులు ఆ తర్వాత పార్లమెంట్ భవనానికి నిప్పంటించారు.ఓలీ, షేర్ బహదూర్ దేవ్‌బా సహా పలువురు ప్రముఖుల ఇళ్లపై దాడి జరిగింది. కాఠ్‌మాండూతో పాటు నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున యువత నిరసనల్లో భాగమయ్యారు. వారిని అదుపు చేసేందకు భద్రతాబలగాలు టియర్ గ్యాస్ ప్రయోగించాయి.%వేలాదిమంది నిరసనకారులు నేపాల్ పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించారు. పార్లమెంట్ భవనం కాంపౌండ్‌లోకి కొందరు నిరసనకారులు బైక్‌లతో ప్రవేశించారు. భవనం ప్రవేశద్వారం దగ్గర నిప్పుపెట్టిన ఆందోళనకారులు నేపాల్ జెండా పట్టుకుని మంటలు చుట్టూ తిరుగుతూ, డ్యాన్స్ చేస్తూ నినాదాలు చేశారు.

భవనం కిటికీలను ధ్వంసం చేసి కొందరు లోపలకి ప్రవేశించారు. లోపలి గోడలపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా సందేశాలు రాశారు.నేపాల్: మంటల్లో పార్లమెంటు భవనం, పలువురు మంత్రుల ఇళ్లకూ నిప్పు, ఆందోళనకారులు వెనక్కి తగ్గాలని ఆర్మీ సూచనమరోవైపు ఓలీ రాజీనామా తర్వాత నీటిపారుదల శాఖ మంత్రి ప్రదీప్ యాదవ్ కూడా పదవి నుంచి తప్పుకున్నారు. వ్యవసాయమంత్రి రామ్ నాథ్ అధికారి, హోం మంత్రి రమేశ్ లేఖక్ రాజీనామాలు సమర్పించారు.నిరసనల్లో చనిపోయిన వారికి న్యాయం చేయాలని యువత డిమాండ్ చేసింది.%నేపాల్‌లో సోషల్ మీడియాపై నిషేధాన్ని వ్యతిరేకిస్తూ జెన్ జీ నిరసనల్లో అనేకమంది మరణించారు. రాజకీయ అవినీతి పెరిగిపోతోందని, భావప్రకటనా స్వేచ్ఛపై పరిమితులు పెరుగుతున్నాయని ఆరోపిస్తూ రాజధాని కాఠ్‌మాండూలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే కేపీ శర్మ ఓలీ రాజీనామా చేశారు.యువత చేస్తున్న ఈ ఉద్యమంపై విస్తృతమైన బలప్రయోగం కారణంగా ఇప్పటివరకు 22 మంది మరణించారుఅధికార సంకీర్ణ భాగస్వాములైన నేపాలీ కాంగ్రెస్, నేపాలీ సమాజ్ పార్టీకి చెందిన పలువురు మంత్రులు రాజీనామా చేసిన వెంటనే ప్రధాన మంత్రి ఓలీ కూడా వారి బాటలోనే నడిచారు.జెన్ జీ నిరసనల్లో ఒక్కరోజులోనే పెద్ద సంఖ్యలో ప్రజలు మరణించడంతో ప్రధాని ఓలీ రాజీనామా చేయాలంటూ ఒత్తిడి పెరిగింది.నేపాల్, నిరసనలు, జెన్ జీ, రాజకీయ అవినీతి, సోషల్ మీడియాఫొటో సోర్స్,%+వ్ఎ ×ఖ్రుస్త్రవం

%ఆయన రాజీనామాను డిమాండ్ చేస్తూ కొన్ని వార్తాపత్రికలు ప్రత్యేక సంపాదకీయాలను ప్రచురించాయని బీబీసీ నేపాలీ సర్వీస్ రిపోర్ట్ చేసింది."రాజ్యాంగంలోని ఆర్టికల్ 77 (1) (ఎ) ప్రకారం నేను ఇవాళ ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేశాను. దీనివల్ల రాజ్యాంగానికి అనుగుణంగా రాజకీయ పరిష్కారం కనుగొనవచ్చు. దేశంలో తలెత్తే అసాధారణ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సమస్యలను పరిష్కరించడానికి మరిన్ని చర్యలు తీసుకోవచ్చు" అని అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్‌కు పంపిన రాజీనామా లేఖలో ఓలీ పేర్కొన్నారు.నేపాల్, నిరసనలు, జెన్ జీ, రాజకీయ అవినీతి, సోషల్ %ఫొటో క్యాప్షన్,నిరసనల్లో భాగంగా అనేకమంది నేతల ఇళ్లను ఆందోళనకారులు తగలబెట్టారు.

కేపీ శర్మ ఓలీ ఇల్లు తగలబెట్టిన ఆందోళనకారులుకాఠ్‌మాండూలో కర్ఫ్యూ విధించినప్పటికీ, మంగళవారం అనేక ప్రదేశాల్లో నిరసనలు, ఘర్షణలు జరిగినట్టు సమాచారం.నిరసనకారుల బృందాలు వివిధ నాయకులు, మంత్రుల ఇళ్లను ధ్వంసం చేశారని, దహనం చేశారని రిపోర్టులు అందుతున్నాయి.

మంగళవారం మధ్యాహ్నానికి నిరసనకారులు సింహ్ దర్బార్, పార్లమెంట్ హౌస్ ఆవరణలోకి ప్రవేశించినట్టు బీబీసీ నేపాలీ సర్వీస్ తెలిపింది.భక్తపూర్‌లోని బాలాకోట్‌లో ఉన్న ప్రధాన మంత్రి కేపీ శర్మ ఓలీ ఇంట్లో మంటలు, విధ్వంసానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో కనిపించాయి. వివిధ మీడియా సంస్థలు కూడా దహనం గురించి వివరాలను అందించాయి.దీంతో పాటు, నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ప్రధాన మంత్రి షేర్ బహదూర్ దేవుబాకు చెందిన బుధనీల్కంఠాలోని నివాసాన్ని నిరసనకారులు ధ్వంసం చేసినట్టు కూడా రిపోర్టులు వచ్చాయి.దేవుబా నివాసాన్ని ధ్వంసం చేశారని తెలుసని, అక్కడి పరిస్థితిని నియంత్రించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని దేవుబా సన్నిహితులు, కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి ఎన్‌పి సౌద చెప్పారు.%మంటల్లో పార్లమెంట్, ఎయిర్‌పోర్టు మూసివేతకాఠ్‌మాండూ లోయలో ప్రతికూల పరిస్థితులతో పాటు త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం చుట్టూ పొగలు ఎగసిపడుతుండడంతో విమానాశ్రయాన్ని మూసివేసినట్టు నేపాల్ పౌర విమానయాన అథారిటీ తెలిపింది.దేశీయ విమానాలు ఇప్పటికే నిలిపివేశారు. ఇప్పుడు అంతర్జాతీయ విమానాలపై కూడా ప్రభావం పడనుంది.

# పిల్లలతో ప్రయాణమా..?

ప్రయాణమంటేనే సహజంగా అలసట, ఒత్తిడి ఉంటాయి. అసౌకర్యం కూడా ఉండే తీరుతాయి. మరి అలాంటి ప్రయాణంలో పెద్దలే మంచాన పడతారు. ఆ ప్రయాణాన్ని చిన్న పిల్లలతో చేయాల్సి వస్తే చాలా జాగ్రత్తలు అవసరం. మాట వింటూ, చెప్తే అర్థం చేసుకునే పిల్లలైతే చెప్పినట్టు వింటారు. పిల్లలతో అనవసరమైన ఒత్తిడి ఎందుకు అనుకుని ఇష్టమైన ప్రదేశాలకు ప్రయాణాన్ని మానుకుంటే జీవితంలో ఎంతో కోల్పోయినట్లే. పిల్లలు మారాం చేస్తారని, రోగాలబారిన పడతారని వెనకడుగు వేస్తే అంతే సంగతులు. వారు ప్రయాణంలో తోడుంటే నవ్వులతో పాటు ఆనందాల జ్ఞాపకాలను కూడా మూటగట్టుకోవచ్చు. కాబట్టి వారితో ప్రయాణం మానేయాలన్న ఆలోచన రానివ్వకపోవడం మంచింది. అలాగని వారితో ప్రయాణం చేయడం అంత సులభం కూడాకాదు. అటువంటి సందరాలేలో ఈ జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది.



**కెమెరా ఇవ్వండి :**

ఊహ తెలిసిన పిల్లలైతే సమాజం మీద, ప్రయాణం మీద ఎంతోకొంత అవగాహన ఉంటుంది. అలాంటప్పుడు ఈ చిట్కా బాగా పని చేస్తుంది. పిల్లలకు కెమెరాలు ఇవ్వడానికి ప్రయత్నించండి. చుట్టుపక్కలనున్న ప్రదేశాల్లో వారికి నచ్చినవి అందులో బంధించమని వారిని ప్రోత్సహించండి. వారిని ఆకర్షించే వస్తువులపై మీరు ఓ కన్నేయండి. వాళ్ళ ఎత్తుల్లోంచి, వారిని ఆకర్షించే ఫొటోలు చూసిన తరువాత మీరు ఆశ్చర్యపోవచ్చు కూడా. జంతువులు, చెట్లు, రోడ్లు, ప్రక ృతి వంటివి వాటిని వాళ్ల చూపు ద్వారా ఎలా ఉందో గమనించి వీలైతే సలహాలు, సూచనలు ఇవ్వండి. అవెలా ఉన్నాయో చెప్పి వారిని ప్రోత్సహించండి.

**అసౌకర్యం అనిపించినా**

పిల్లలతో ప్రయాణమంటే చాలా ఓపిక, సహనం అవసరం. పిల్లలను కొత్త ప్రదేశాలకు తీసుకెళ్తే అక్కడ వారిని ఆకర్షించేవి చాలా ఉంటాయి. వాళ్లకు ఏదైనా నచ్చితే అంత తొందరగా విడిచిపెట్టరు. ఎయిర్‌పోర్ట్, బస్టాండులు, రైల్వే స్టేషన్లలో పిల్లలను ఆకర్షించేందుకు మరింత అందంగా ముస్తాబు చేసి పెడతారు. పర్యాటక ప్రదేశాల్లో అయితే చెప్పనక్కర్లేదు. అలాంటప్పుడు వాళ్లపై అరవకుండా అర్థమయ్యేలా వివరించాలి. ఆయా ప్రాంతాల్లో ఏదైనా నచ్చినట్లు అనిపిస్తే అక్కడ కాసేపు ఉండగలగాలి. పిల్లలు నచ్చిన వాటితో సమయాన్ని గడుపుతున్నప్పుడు మీరు వారిని ఇబ్బంది పెట్టడం సరికాదు. మీకు కొంత అసౌకర్యంగా అనిపించినా, వారు నచ్చినట్టు ఉండేలా మీరు చేయగలగాలి.

**వాతావరణ మార్పులు**

ఒక్కో జిల్లాకు ఒక్కో వాతావరణం ఉంటుంది. అలాంటిది రాష్ట్రాలు, బార్డర్లు దాటి పోతే అక్కడ ఎలాంటి వాతావరణం ఉంటుందో ముందే ఊహించలేం. అందుకే వాతావరణ మార్పులకు సిద్ధంగా ఉండాలి. వాతావరణ మార్పులు పిల్లల ఆరోగ్యంపై కచ్చితంగా పడతాయి. అందుకే, పిల్లల ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దాంతో, మీ పిల్లలు కొత్త ప్రదేశంలో కూడా ఎంతో సౌకర్యవంతంగా ఉంటారు. పిల్లలకు వేసే దుస్తుల విషయంలో అశ్రద్ధ వహించడం మంచిది కాదు.



**మెడిసిన్స్ మర్చిపోవద్దు**

ప్రయాణంలో మీ పిల్లల ప్రవర్తనలో ఏ మాత్రం మార్పు వచ్చినా జాగ్రత్త పడాలి. సరిగ్గా తినకపోయినా, సాధారణంగా ఉండకపోయినా, ఎందుకు అలా ఉంటున్నారో తెలుసుకోండి. వీలైతే ప్రయాణానికి ముందు పిల్లల డాక్టర్‌ని సంప్రదించి మందులు తీసుకెళ్లండి. ఎందుకైనా మంచిది, మీతో పాటు ఫస్ట్ ఎయిడ్ సామాగ్రి పట్టుకెళ్ళడం మర్చిపోకండి.

**మొబైల్ యాప్‌లు**

ప్రయాణంలో యాప్‌లు చాలా అవసరం అవుతాయి. లొకేషన్ దగ్గర్నుంచి,ఫుడ్ వరకు అన్ని ఏర్పాట్లు, వసతులు యాప్‌లలో దొరుకుతున్నాయి. పిల్లల కోసం ప్రత్యేకించి బొమ్మలు తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ మీ పిల్లలు మిమ్మల్ని అసౌకర్యానికి గురి చేస్తుంటే గేమ్ యాప్ ఓపెన్ చేసి వారి చేతికి మొబైల్ ఇచ్చేయండి. పిల్లలు రంగులు వేసే పుస్తకాలను కూడా మీరు పట్టుకెళ్ళవచ్చు.



# సముద్రమట్టం.. సమాన ప్రాంతం



చుట్టూ సముద్రం.. కనుచూపు మేర నీరు.. మేఘాలను తాకే అలలు.. అందమైన ద్వీపం. ఇన్ని ఆనందాల నడుమ కొన్ని అనివార్యాలు కూడా ఉంటాయి. కిరిబటి సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఒక పట్టణం. పసిఫిక్ మహా సముద్రానికి మధ్యలో 33 సముద్ర దీవులు, పగడపు దిబ్బలు కలిగిన అదుతే దీవి.ఆకాశం నుంచి మొదలు నేలపై ఉన్న సముద్రపు నీళ్లు కూడా నీలిరంగు వర?ంలో ఉంటాయి. మధ్యన ఆకుపచ్చ అందాలతో చెట్లు ఏదో పెయింటింగ్ వేసినంత అదుతేంగా దర్శనమిస్తాయి. 2100 నుంచి ఈ ప్రాంతంలో మనుషుల సంచరిస్తున్నాయి. ఇక్కడ ప్రాణుల మనుగడ సాగుతుందని తెలుస్తుంది. సముద్రపు అంచున గోడలా ఉన్న ఈ నగరం సముద్ర అలల తాకిడికి శిథిలావస్థకు చేరుకున్నది. దాంతో అక్కడ నివాసం ఉండే జనాలు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. ఇప్పుడు అక్కడ చూడడానికి ఏమీ లేకున్నా బాగుంటుంది. ప్రక ృతి విపత్తుల వల్ల ఆ ప్రాంతం అంతా జలమయం అయి ఛిన్నాభిన్నం అయిపోయింది. అక్కడ ప్రజల శ్రమ ఫలితంగా ఆ ప్రాంతం మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. ప్రపంచంలో సూర్యుణి? మొదట ఇక్కడి వాళ్లు మాత్రమే చూడగలరు. కిరిబటి ప్రపంచంలోనే ఒక వింతైన సముద్ర దీవి. ఇప్పుడా ప్రాంతం అంతా టువాలుగా మారిపోయింది. అక్కడి ప్రభుత్వం ప్రజలకు ధైర్యాన్నిస్తూ పర్యాటకాన్ని, ఉపాధిని పెంచుతున్నది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నది. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్రాంతం సముద్ర మట్టానికి సమానంగా ఉంటుంది.

# నూటొక్క సొరంగాల అద్భుతం

ఒకవైపు నల్లమల కొండల అందాలు.. ఇంకోవైపు ఆహ్లాదకరమైన వాతావరణం. ఈ పైపై అందాలను సవాలు చేస్తూ వెలిసిన భారీ బిలం. అందులోనే ఆలయాలు. అందులోనే కోనేరులు. అంతుచిక్కని రహస్యాలు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల సమీపంలో ఉన్న గుత్తికొండ బిలం విశేషాలివి.గుత్తికొండ బిలం ప్రక ృతి అదుతేం. 101 సొరంగాలతో ఉంటుంది. ఇవి యుగాల కిందట ఏర్పడినవని చెబుతారు. వీటిలో నూటొక్క కొలనులు ఉన్నాయంటారు. గుర్తించినవి మాత్రం ఆరేడే! చీకటి గుహలో ఉన్నా.. కొలనుల్లోని నీరు స్వఛరేగా ఉండటం విశేషం. కొలను అడుగు భాగం కనిపించేంత పారదర్శకంగా నీళ్లుంటాయి. చీకటి మల్లయ్య స్వామి గుడి బిలంలోనే ఉంటుంది. కొలనులో స్నానం ఆచరించి మల్లయ్యస్వామిని దర్శించుకుంటారు భక్తులు. ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు ఇది. విచిత్రమైన బిలం.. అందులో సొరంగాలు.. పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. కొన్ని సొరంగాలు శ్రీశైలం, అమరావతి, తిరుపతి, అహోబిలం, చేజర్లకు దారితీస్తాయని చెబుతారు. శాలివాహన రాజుల కాలంలో గుత్తికొండ బిలం బాగా వెలుగులోకి వచ్చింది. ఈ క్షేత్రాన్ని దక్షిణకాశీగా పిలిచేవారు.

కొండపై అమ్మవారి ఆలయంతో పాటు భరతమాత గుడి ఉంది. పల్నాటి యుద్ధం తర్వాత బ్రహ్మనాయుడు ఈ బిలంలోనే తపస్సు చేసి దేవుడిలో ఐక్యమయ్యాడని స్థానిక కథనం. బిలంలోని ఓ సొరంగానికి బ్రహ్మనాయుడి పేరు పెట్టారు. ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశి, శివరాత్రి సందఠరేగా గుత్తికొండకు భక్తులు భారీగా తరలి వస్తారు.

**చేరుకునేదిలా..**

గుంటూరు నుంచి పిడుగురాళ్లకు వెళ్లాలి. అక్కడి నుంచి జానపాడు, జూలకల్లు మీదుగా గుత్తికొండ బిలం (20 కి.మీ.) చేరుకోవాలి.


# పశ్చిమ కనుమల్లో ఆకుపచ్చ స్వర్గం

అడవి.. మానవ మూలాల్ని మరిచి పోకుండా దాచుకున్న మార్మిక ప్రపంచం. అందులోకి అడుగు పెడితే.. మానవుల నుంచి మనుషులుగా మారాక.. మరిచిపోయిన ఆ ఆదిమ బంధం మళ్లీ గుర్తుకొస్తుంది. కేరళలోని వయనాడ్‌లో నాలుగు రోజులు అరణ్యవాసం చేస్తే.. ఆ అద్భుత అనుభవం మన సొంతమవుతుంది. అడవుల్లోని ఆకుపచ్చ పరవశం, ప్రక ృతి సౌందర్యం, జల గలగలలు, పక్షుల కిలకిలలు.. మలబార్ రుచులు.. మైమరపిస్తాయి. పర్యాటక ప్రియుల కోసం.. వయనాడ్ టూరిజం ఆర్గనైజేషన్ ఏటా మాన్‌సూన్ కార్నివాల్ స్ప్లాష్‌ను నిర్వహిస్తోంది. ‘ఆంధ్రజ్యోతి’తో పాటు పలు పత్రికల ప్రతినిధులను అందుకు ఆహ్వానించింది. ఈ బ ృందం వయనాడ్ ప్రాంతంలోని పలు పర్యాటక ప్రదేశాలను తిలకించింది.. నగరంలో బతుకుతుంటే అడవిలో బతుకుతున్నట్లే ఉంటుంది. అదే, నిజమైన అడవిలోకి వెళితే మనలోకి మనం ప్రయాణించిన అనుభూతి కలుగుతుంది. రెండు చోట్లా మనిషి ఏకాకే..! కిక్కిరిసిన జనారణ్యంలోని ఒంటరితనానికీ, ఆకుపచ్చ అరణ్యంలోని ఏకాంతానికీ – బతకడానికీ, జీవించడానికీ ఉన్నంత వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకటి.. మనల్ని మనకు కాకుండా చేస్తే, మరొకటి.. మనల్ని మనకు మళ్లీ తిరిగి అప్పగిస్తుంది. అడవి.. ఒక అరోమా థెరపీ! మానసిక ఒత్తిళ్లను కడిగేసి.. కొత్త జీవశక్తిని నింపే ప్రక ృతి చికిత్స. ఉత్తర కేరళలోని పశ్చిమ కనుమల్లో పరుచుకున్న ఆకుపచ్చ స్వర్గం ‘వయనాడ్’ అడవుల్లో విహరించినప్పుడు కలిగిన మధురానుభూతి ఇది. తిరువనంతపురం, అలప్పీ, కొట్టాయం, ఎర్నాకుళం వంటి దక్షిణ కేరళ ప్రాంతాలకు తెలుగువాళ్లు ఎక్కువగా వెళుతుంటారు కానీ, ఉత్తర కేరళను తక్కువ మందే సందర్శిస్తుంటారు. కర్ణాటక, తమిళనాడులకు దగ్గరగా ఉంటుంది కాబట్టి.. ఆ రాష్ట్రాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువ. వయనాడ్, కోజికోడ్, మలప్పురం వంటివన్నీ ఉత్తర భాగంలోని పర్యటక ప్రదేశాలు. వీటిలో వయనాడ్ ఎంతో ప్రత్యేకమైనది. ఎటుచూసినా దట్టమైన అడవులు, కొండలు, లోయలు, నదులు, జలపాతాలు, వన్యప్రాణులు, కాఫీ, తేయాకు, మసాలా దినుసుల తోటలు, వక్క చెట్లు, ఆయుర్వేద పంచకర్మ చికిత్స కేంద్రాలు, విలాసవంతమైన రిసార్టులు.. కనువిందు చేస్తాయి. కోజికోడ్ నుంచి 76 కి.మీ. వెళితే.. ఈ ప్రాంతం వస్తుంది. కాలికట్ ఎయిర్‌పోర్టు నుంచి మూడున్నర గంటలు ప్రయాణిస్తే.. ఇక్కడికి చేరుకోవచ్చు. వయనాడ్ పర్వతాలు తమిళనాడులోని మధుమలై, కర్ణాటకలోని బందీపూర్‌ల మీదుగా విస్తరించాయి. మైసూర్, కూర్గ్, ఊటి, బెంగళూరులకు వెళ్లినప్పుడు.. వయనాడ్‌ను సందర్శించవచ్చు.

**యడక్కల్ కేవ్..** ప్రపంచ వారసత్వ సంపదల్లో ఒకటి. వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టా నుంచి పాతిక కిలోమీటర్ల దూరం. సముద్ర మట్టానికి 1200 మీటర్ల ఎత్తులో ఉంటుందీ గుహ. కొండ మీద నాలుగు పెద్ద గుండ్లతో గూడులా ఏర్పడిన ప్రక ృతి మాయాజాలం. క్రీ.పూ.ఆరువేల ఏళ్ల క్రితం గిరిజనులకు ఆవాసంగా ఉండేదని చరిత్రకారులు చెబుతున్నారు. గుహ లోపలున్న రాళ్లపై చెక్కిన కుడ్యచిత్రాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. జంతువులు, పక్షులు, చక్రాల బండ్లు, అంకెలు, అక్షరాలను రాళ్లపై పొదిగారు. తలపై కిరీటం పెట్టుకున్న ఆదివాసీ నాయకుడి చిత్రం ఉంది. ఈ గుహను 1890లో మలబార్ జిల్లాలో పనిచేసిన పోలీసు అధికారి ఎఫ్.ఫాసెట్ కనుక్కున్నారు. అప్పట్లో ఆయన ఇండియన్ యాంటిక్వరీ అనే జర్నల్‌లో పరిశోధనాత్మక కథనం రాయడంతో వెలుగులోకి వచ్చింది. పర్వతారోహకులు, చరిత్ర ఔత్సాహికులకు ఎంతో నచ్చే ప్రదేశం ఇది. అయితే గుహపైకి చేరుకోవాలంటే కాస్త ప్రయాస పడాలి. గుహపైకి వెళ్లిన తరువాత కింద కనిపించే కొండలు, పచ్చదనం మన అలసటను మాయం చేస్తాయి.

**వైతిరి..** ఇదొక పట్టణం. కొండలు, అడవులు, జలపాతాలు, రిసార్టులకు పెట్టింది పేరు. వైతిరి నుంచి మూడు కిలోమీటర్లు వెళితే.. పోకొట్ అనే నాచురల్ లేక్‌కు చేరుకోవచ్చు. ప్రశాంతమైన వాతావరణం ఉంటుందిక్కడ. బోటు ఎక్కి సరస్సులో విహరించవచ్చు. సమీపంలోని ఆక్వేరియంలో రకరకాల చేపలు చూడ ముచ్చటగా ఉంటాయి. పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక పార్క్ కూడా ఉంది. ఇక్కడి నుంచి సోచిపారా జలపాతానికీ చేరుకోవచ్చు. వైతిరి విలేజ్ స్టార్ హొటల్‌లో విడిది చేస్తే.. చుట్టుపక్కలున్న ప్రదేశాలన్నీ చుట్టేయొచ్చు. మూడు కిలోమీటర్ల నుంచి వంద కిలోమీటర్ల పరిధిలో కనీసం ఇరవై పర్యటక ప్రదేశాలను చూడొచ్చు. వైతిరి పట్టణం వయనాడ్ పర్యటనకు కేంద్రబిందువు.

**బాణాసుర డ్యామ్...** వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టాకు 21 కి.మీ. దూరంలోని బాణాసుర డ్యామ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. దీన్ని 1979లో కబినీ నది మీద నిర్మించారు. కేరళను పాలించిన మహాబలి కొడుకు బాణాసుర పేరునే డ్యామ్‌కు పెట్టారు. పచ్చని కొండల మధ్యన చీలిన పాయల్లో ఒదిగి ఉంటుందీ డ్యామ్. మట్టితో కట్టిన అతి పెద్ద డ్యామ్ ఇదే. ఆసియాలో రెండోది. డ్యామ్‌ను తిలకించిన తరువాత శ్రీ అయ్యప్ప మందిర్, శ్రీ నాథ్ మందిర్, నిరూర్ శివ మందిర్ వంటి ఆలయాలను దర్శించవచ్చు. కల్‌పెట్టా మీదుగా వెళ్లే వాళ్లు.. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని చెంబ్రాపీక్‌కు కూడా వెళ్లొచ్చు. మెప్పడి పట్టణం నుంచి వెళితే చాలా దగ్గర. వయనాడ్ జిల్లాలోనే అత్యంత ఎత్తయిన ప్రదేశం చెంబ్రా. సముద్ర మట్టానికి సుమారు 2,100 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పర్వతారోహకులు ఉత్సాహంతో వస్తుంటారిక్కడికి. మెప్పడికి సమీపంలోని మరొక పర్యాటక ప్రదేశం.. సోచిపార జలపాతం. మూడు పాయలుగా అలరించే జలపాతం పర్యాటక అనుభూతిని రెట్టింపు చేస్తుంది.



# సరి కొత్త రకం సీతాఫలంతో మంచి లాభాలు..





సీతాఫలం పండ్లు అందరికి బాగా తెలిసిన పండు. ఈ పండ్లు ఎక్కువగా గుట్ట ప్రాంతాల్లో , కొండల్లో, రోడ్ల పక్కన , పొలం గట్లలో ఉండేవి. ఈ పండ్లు కేవలం చలికాలంలో మాత్రమే వస్తాయి. ఇప్పుడు రియల్ ఎస్టేట్ వచ్చాక ఈ చెట్లు పెద్దగా కనిపించడం లేదు. ఈ పంట ద్వారా కూడా ప్రస్తుతం రైతులకి మంచి లాభాలు వస్తున్నాయి. సీతాఫలం పండ్ల చెట్లల్లో రెండు కొత్త రకాలు ఉన్నాయి. ఈ రకాలని గ్రాఫ్టింగ్ ద్వారా తయారు చేశారు.ఈ రెండు రకాలని బాలానగర్, సూపర్ గోల్డ్ అని పిలుస్తున్నారు. బాలానగర్ వెరైటీ మొక్కలో చిన్న చిన్న ఆకులు ఉంటాయి. ఈ మొక్క గ్రాఫ్టింగ్ పద్దతిలో సాగు చేశారు. ఈ రకం మొక్కని నాటిన రెండు సంవత్సరాల తర్వాత పంట దిగుబడి వస్తుంది. ఈ మొక్క జూన్ లేదా జులై నెలలో పూతకు వస్తుంది. సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో కోతలు కోసుకోవచ్చు.%రెండో రకం సూపర్ గోల్డ్ రకం. ఈ మొక్క కూడా గ్రాఫ్టింగ్ పద్దతిలో సాగు చేశారు. ఈ రకం మొక్కలను నర్సరీలో ఆరు నెలలు పెంచి రైతులకి ఇస్తారు. మొక్క నాటిన తర్వాత రెండు సంవత్సరాలు రెగ్యులర్గా ట్యూనింగ్ చేయాలి. ఈ మొక్కలని ఏపుగా పెరిగేలా పెంచాలి. ఎక్కువ కొమ్మలు వస్తాయి ఈ రకం మొక్కలో. రెండు సంవత్సరాలు పూర్తి అయ్యాక ఈ చెట్ల నుంచి దిగుబడి రావడం మొదలు అవుతుంది.

రైతుల ప్రాణాలకి ముప్పుగా మారిన టమాట ధర.!%మూడో సంవత్సరం నుంచి ఈ మొక్కలకి నీటిని ఇవ్వకూడదు. ఎండాకాలంలో ఈ మొక్కలు పూర్తిగా రెస్టింగ్ మోడ్లోకి వెళ్తాయి. ఈ కాలంలో ఎక్కువగా ఆకులు రాలిపోతాయి. మే నెలలో ఆకులని కత్తరించాలి. జూన్ నెలలో వర్షాలు రావడంతో ఆకులు చిగురించి మళ్ళీ పూత రావడం మొదలు అవుతుంది. ఈ రకం చెట్లులో స్వీయ పరాగసంపర్కం జరుగుతాయి.

సూపర్ గోల్డ్ రకంలో నవంబర్ నెలలో కోతలు మొదలు అవుతాయి. జనవరి నెల ఆకరిలో కోతలు పూర్తి అవుతాయి. ఈ రెండు రకాలకు కేవలం పూత వచ్చే సమయంలో మాత్రమే నీటిని ఇవ్వాలి. ఆ తర్వాత ఈ పంటకి ఎలాంటి నిర్వహణ పనులు ఉండవు. ఈ చెట్లకి పిండి నల్లి బెడద ఎప్పుడైనా ఉంటే ఒక లీటర్ నీటిలో 5 గ్రాముల సున్నం కలిపి చెట్లకి పిచికారీ చేయాలి. ఇలా చేస్తే పిండి నల్లి పూర్తిగా తొలగిపోతుంది.

సీతాఫలం పండ్లని పొలం దగ్గరే కొనుకుంటే రైతులు కిలో 50 రూపాయలకి అమ్ముతున్నారు. వ్యాపారులు పొలం దగ్గర కొనుగోలు చేసి మార్కెట్లో ఎక్కువ ధరకి అమ్ముతున్నారు. మార్కెట్లో కిలో 100-150 రూపాయలకి అమ్ముతున్నారు. ఈ చెట్లకి కేవలం నాలుగు నెలలు నీళ్ళు, ఎరువులు ఇస్తే చాలు, ఆ తర్వాత ఈ చెట్లకి నీళ్లు కూడా ఇవ్వాల్సిన అవసరం ఉండదు. ఒక ఎకరంలో ఈ పండ్లను సాగు చేస్తే ఒక సీజన్లో 2-3 లక్షల లాభాలు వస్తాయి.

## మొక్కలో హార్మోన్ల ఉత్పత్తి వల్ల కలిగే లాభాలు ఏంటి.?



మనుషులు, జంతువులలో మాదిరిగానే మొక్కలలో హార్మోన్లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మొక్కలలో కొన్ని భాగాల్లో సూక్ష్మ పరిమాణంలో తయారై ఇతర భాగాలకు ప్రయాణం చేసి మొక్క పెరుగుదల, అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. విత్తనం మొలకెత్తటం దగ్గర నుండి చెట్టు పుష్పించి, పిందె, కాయ అభివృద్ధి వరకు ఈ హార్మోన్ల ప్రభావం ఉంటుంది. విత్తనం తయారీ వరకు హార్మోన్లలు ఎక్కువ ప్రభావంగా ఉపయోగపడ్తాయి.

మొక్కలలో తయారయ్యే సహజ హార్మోన్లు 5 రకాలు:

1. ఆక్సిన్లు
2. జిబ్బరిన్లు
3. సైటోకైనిన్లు
4. పెరుగుదల నియంత్రించేవి
5. ఇథలీన్

1. ఆక్సిన్లు : ఇవి ముఖ్యంగా కొత్తగా విభజన చెందిన కణాల పరిమాణం పెరగడానికి ఉపయోగపడ్తాయి. మొక్కలలో సహజంగా తయారయ్యేది ఇండోల్ ఎసిటిక్ ఆమ్లం. విత్తనాలు మొలకెత్తడంలోను, చెట్టు పెరుగుదలకు, పూలు, కాయలు రాలిపోకుండా, వేర్లు పెరగడానికి తోడ్పడుతాయి.

-2023: పీజేటీఎస్ఏయూ లో ఘనంగా ముగిసిన అగ్రి యూత్ సమ్మిట్ -2023

ఆక్సిన్ల 3 రకాలు:

నాఫ్తలీన్ గ్రూపు : నాఫ్తలీన్ ఎసిటిక్ ఆమ్లం, బీటానేఫ్తాక్సీ ఎసిటిక్ ఆమ్లం, మిథైల్ ఎస్టర్ ఆఫ్ ఎన్.ఎ.ఎ.

ఫినాక్సీ గ్రూపు : 2,4 డైక్లోరో ఫినాక్సీ ఎసిటిక్ ఆమ్లం, 2,4,5 %--% ట్రైక్లోరో ఫినాక్సీ.

2. జిబ్బరిలెన్లు : మొక్క కణాలు బాగా పొడవుగా పెరగడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మొక్కలలో దాదాపు 50 రకాల జిబ్బరిన్లు తయారు అవుతాయి. ఇందులో ముఖ్యమైనది జి.ఎ-3 ఉంటుంది. మొక్కలు పొడవుగా ఎదగటానికి, విత్తనం మొలకెత్తటానికి, గింజలు లేకుండా కాయల అభివృద్ధి వీటిని వాడుతారు.

3. సైటోకైనిన్లు: ఇవి కణ విభజనకు అవసరం అవుతుంది. జియాటిన్ అనబడే సహజమైన సైటోకైనిన్ మొదటిసారిగా మొక్కజొన్న గింజలలో కనుగొన్నారు.

4. పెరుగుదల నియంత్రించే హార్మోన్లు : ఇవి ఆక్సిన్లకు వ్యతిరేకంగా పని చేస్తాయి. మొక్క పెరుగుదలను తగ్గించి త్వరగా పూత రావటానికి వాడుతారు. మొక్కల్లో సహజంగా తయారయ్యే ఇఓటరు అబ్సిసిక్ , మాలిక్ హైడ్రజైడ్ , ట్రై-అయిదో బెంజాయిక్ ఆమ్లం. ఆలుగడ్డ, ఉల్లిపాయలు నిలువలో మొలకెత్తకుండా చేయడానికి, గింజలు మొలకెత్తకుండాను, మొక్కల ఎత్తును తగ్గించి, గుబురుగా పెరగడానికి, త్వరగా పూత రావటానికి వాడుతారు.

5. ఇథలీన్: ఇది గాలి రూపంలో పని చేస్తుంది. కాయలు త్వరగా పండటానికి, మంచి రంగు రావడానికి తోడ్పడుతుంది. మామిడి, అనాస మొక్కలలో పూత రావటానికి తోడ్పడుతుంది.


## లిల్లీ పంటను ఇలాంటి నేలలో వేస్తేనే దిగుబడులు వస్తాయి..


లిల్లీ మురిపిస్తుంది. సువాసన లాభాలతో రైతుల మనస్సును మైమరిపిస్తోంది. పెద్దగా చీడపీడల బెడద లేకపోవడంతో సంప్రదాయ పంటలను వదిలిపెట్టి ఉద్యాన పంటలను ఎంచుకుంటున్నారు యువరైతులు. ముఖ్యంగా చీడపీడల లేని లిల్లీ సాగును ఎంచుకుంటున్నారు. దీంతో కొంతమంది రైతులు లిల్లీ పంటతో మంచి దిగుబడులను సాధిస్తు మార్కెట్లో లాభాలను అర్జిస్తున్నారు. అసలు లిల్లీ పంటకు ఎలాంటి నేలలు అవసరం, దానికి ఎలాంటి సస్యరక్షణ చర్యలు చేపట్టాలనే వివరాలు మనం ఇప్పుడు ఏరువాకలో తెలుసుకుందాం

**రోజు వారి ఆదాయాన్ని పొందవచ్చు**

లిల్లీ పంటను ఒకసారి నాటితే.. మూడేళ్ల వరకు పూల ద్వారా రోజు వారి ఆదాయాన్ని పోందవచ్చు.. ఈపంటకు ఇతర ఉద్యాన పంటల లాగా నర్సీరిలపై ఆధారపడే అవసరం లేదు.. ఎందుకంటే ఈపంట సాగుకు అవసరమైన దుంపలను తోటి రైతుల నుంచి సేకరించుకునే సౌలభ్యం ఉంది. మూడేళ్ల వయసున్న తోటల నుంచి సేకరించిన దుంపలను నాటేందుకు వినియోగించాలి. ఈపంటను అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చు అయితే తేలికపాటి ఇసుక నేలలు, ఒండ్రు నేలల, ఎర్ర గరప నేలలు, వీటి సాగుకు చక్కటి అనుకూలంగా ఉంటాయి. పంట వేసిన పొలంలో నీరు నిల్వ ఉండకుండా మురుగు నీటి వసతి కల్పించాలి. లేకుంటే అనేక రకాల వ్యాధులు వ్యాపించి దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంది.

సంవత్సరం పొడవునా ఆదాయాన్ని అందించే లిల్లీ పూల సాగు రైతులకు మంచి లాభాల బాట పట్టిస్తోంది. . పరిమళాలు వెదజల్లే లిల్లీ





పూలను అలంకరణలోను, బొకేలు, సుగంధ తైలాలు ఉత్పత్తిలోనూ అధికంగా వినియోగిస్తారు.

దాంతో లిల్లీ పూలు వాణిజ్యపరంగా ప్రపంచ మార్కెట్లో సైతం అన్ని కాలాల్లో నిలకడైన ధర లభిస్తుండడం వల్ల చాలా మంది రైతులు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. లిల్లీ పూలు సమశీతోష్ణ స్థితి కలిగిన వాతావరణ పరిస్థితుల్లో పెరిగి అధిక దిగుబడులను ఇస్తాయి. ఎకరానికి 60వేల నుంచి 70వేల దిగుబడి వస్తుంది. లిల్లీ పూలను తామర పురుగులు, పేనుబంక, మొగ్గ తొలుచు పురుగు, నెమటోడులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంది.. కాబట్టి ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

గతంలో కంటే ఇప్పుడు పెట్టుబడులు బాగా పెరిగిపోయాయి. మారుతున్న పరిస్థితులు కాలానుగునంగా హెచ్చుతగ్గులు అవుతున్నాయి. కనీస మద్దతు ధర లేక రైతులు విలవిల లాడుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నాకు. ఇక కౌలురైతులు పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇలాంటి పరిస్థితులో లిల్లీ పూలసాగు రైతులకు మరింత చేరువగా ఉంటుది. ఒక్కసారి నాటితే మూడు సంవత్సరాల పాటు దిగుబడులు పోందవచ్చు. పెట్టిన పెట్టుబడులు కంటే ఎక్కువ లాభాలను అర్జించవచ్చు.. పూలకు మార్కెటు అన్ని వేళ్లలా ఉంటుది. మరీ ఇంకెందుకు అలస్యం మరీ స్టాట్ చేద్దామా..

## కొబ్బరిలో అంతర పంటగా కర్పూర రకం అరటి - రూ.18 లక్షల ఆదాయం








ఓ స్ఫూర్తి మనిషిని బుషిని చేస్తుంది. ఓ ప్రోత్సహం ఉన్నత శిఖరాలకు చేరుకుంటుంది. ఓ ప్రేరణ ఎందరికో మార్గదర్శకం ఆవుతుంది%ఔ%కంప్యూటర్ వదిలి నాగలి పట్టాడు.. వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపిస్తున్నాడు నెల్లూరుకు చెందిన రైతు ప్రసాద్. ఉన్నతమైన చదువు, అమోరికాలో మంచి ఉద్యోగం. లక్షలలో జీతం అయినా ఎదో ఆసంతృప్తి, ఎదో సాధించాలని తపన. వ్యవసాయంపై ఇష్టంతో సొంత ఊరుకు చేరుకున్నాడు. ఆ యువరైతు గురించి మనం ఇప్పుడు ఏరువాకలో తెలుసుకుందాంపలువురికి ఆదర్శప్రాయం: నెల్లూరు జిల్లా, కె కోట మండలం, సాగిపాడు మండలంలో అతనికి 25 ఎకరాల మెట్ట భూమి ఉంది. ఎలాగైనా ప్రకృతి వ్యవసాయం చేసి పలువురికి ఆదర్శప్రాయం అవ్వాలని అనుకున్నాడు. అంతే ఉద్యోగం మానేసి కొన్ని రోజులు పాలేకర్ వద్ద శిక్షణ పొందాడు. ప్రకృతి వ్యవసాయం చేయడం నేర్చుకున్నారు. ఇక ఆలస్యం చేయకుండా వెంటనే పొలంలో దిగిపోయాడు.

ఇప్పుడు ఆఇంజనీర్ చేసిన అద్భుతాలను చూసేందుకు చాలా ప్రాంతాల నుంచి రోజుకు వంద మంది దాకా రైతులు వస్తున్నారు. అంతర పంటగా కర్పూరం రకం అరటి: ప్రసాద్ వ్యవసాయంతో పాటు వాటి అనుబంధ వ్యాపకాలపై కూడా ఆసక్తి ఏర్పడింది. ముందుగా తనకున్న పొలంలో కొబ్బరి, అందులో అంతర పంటగా కర్పూరం రకం అరటి మొక్కలను నాటాడు. వీటికి తోడు కోకో, పశు గ్రాసం సాగును కూడా ప్రారంభించాడు. యంత్రాలకు బదులు చిన్నపాటి టిల్లర్ ను రంగంలోకి దింపాడు. కూలీల సమస్యలను కూడా తగ్గించుకున్నాడు. ఇలా రసాయనాలు తగ్గించుకుంటూ పొలం మొత్తం గో ఆధారిత వ్యవసాయం మొదలు పెట్టాడు. రసాయన ఎరువులను బదులుగా మొక్కల వద్ద ఆవు పేడతో నింపడం ప్రారంభించాడు. మొక్కళ్ల మొదళ్ల వద్ద 9 అంగుళాల లోతు గుంతలు తీసి వర్షపు నీరు ఇంకేలా చేశారు.. కొబ్బరి ఆకులను కూడా సేంద్రీయ ఎరువుగా తయారు చేసుకుని వాడటం ప్రారంభించాడు. పొలంలో నాటిన మొక్కలు మొత్తానికి మల్చింగ్ చేయడంతో నీటి వాడకం కూడా గణనీయంగా తగ్గింది.రూ.18 లక్షల ఆదాయం: ప్రసాద్ వ్యవసాయం ప్రారంభించినప్పుడు అతని పొలంలో సాగునీటి సమస్య తీవ్రంగా ఉండేది. నేల పరిస్థితులను గమనించి తక్కువ నీటితో ఎక్కువ ఫలసాయం వచ్చేలా పాలేకర్ విధానాలు అమలు చేశారు. జీరోబడ్జెట్ సాగు ప్రారంభించారు. ఆవుపేడ, ఆవు మూత్రంతో తయారు చేసిన జీవామృతంతో రసాయనక ఎరువుల ఖర్చు తగ్గించుకున్నాడు. మల్చింగ్ విధానాలు అమలు చేసాడు. బహుళ పంటలు పండించడం ద్వారా రూ.18 లక్షల ఆదాయం సంపాదిస్తున్నాడు. విజయవాడలో సేంద్రీయ ఉత్పత్తులను విక్రయించడానికి రిటైల్ అవుట్లెట్ తెరవడం ద్వారా కూడా మంచి ఆదాయం వస్తోందని ప్రసాద్ సగర్వంగా చెబుతున్నారు. సాగు ఖర్చులు పెరిగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేటి రోజుల్లో వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపించారు. మనిషి తలుచుకుంటే ఏదైనా సాధించగలడు అని నిరూపించాడు ఇంజనీర్, రైతురాజు అని నిరూపించాడు ఆ యువరైతు, వ్యవసాయంలో ఎలాంటి ఒత్తిడి ఉండదన ఈరైతు ఆరోగ్యకరమైన జీవితం గడుపుతూ, ప్రకృతితో మమేకం కావచ్చు అంటున్నాడు ప్రసాద్. అందుకే యువత వ్యవసాయంలోకి రావాలని పిలుపు నిస్తున్నారు.

# మీ థైరాయిడ్ పనితీరును మెరుగు పరచడానికి 3 యోగా ఆసనాలు

ఆరోగ్యకరమైన జీవనశైలి థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడానికి మీకు సహాయపడుతుంది. థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరిచేందుకు మరియు మీ జీవక్రియను పెంచడానికి ఈ యోగా ఆసనాలను మీ దినచర్యలో చేర్చడానికి ప్రయత్నించండి. దాదాపు ప్రతి మూడవ భారతీయుడు ఏదో ఒక రకమైన థైరాయిడ్ రుగ్మతతో బాధపడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. బరువు పెరగడానికి మరియు హార్మోన్ల అసమతుల్యతకు థైరాయిడ్ సమస్యలు ప్రధాన కారణాలలో ఒకటి. ఈ పరిస్థితి పురుషులతో పోలిస్తే మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఇందులో మంచి పోషణ, క్రమమైన వ్యాయామం, థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడంలో మీకు సహాయపడుతుంది. వాస్తవానికి, మీ దినచర్యకు యోగా జోడించడం మీ థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో మరియు మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రధానంగా రెండు రకాల థైరాయిడ్ రుగ్మతలు ఉన్నాయి – హైపోథైరాయిడిజం (తగినంత థైరాయిడ్ హార్మోన్లు లేకపోవడం) మరియు హైపర్ థైరాయిడిజం (అధిక థైరాయిడ్ హార్మోన్లు కలిగి ఉండటం). ప్రధాన కారణాలలో ఒకటి మన దైనందిన జీవితంలో ఒత్తిడి. థైరాయిడ్ గ్రంథి మీ శరీరంలోని దాదాపు అన్ని జీవక్రియ ప్రక్రియలను ప్రభావితం చేసే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. అత్యంత సాధారణ థైరాయిడ్ సమస్యలు థైరాయిడ్ హార్మోన్ల అసాధారణ ఉత్పత్తిని కలిగి ఉంటాయి. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. థైరాయిడ్ రుగ్మతల లక్షణాలు రాత్రి 8 నుండి 10 గంటలు నిద్రపోయాక లేదా రోజూ ఒక ఎన్ఎపి తీసుకోవలసిన అవసరం వచ్చిన తరువాత అలసట బరువు పెరగడం లేదా బరువు తగ్గలేకపోవడం మూడ్ స్వింగ్స్, ఆందోళన లేదా నిరాశ హార్మోన్ల అసమతుల్యత – పిఎంఎస్, క్రమరహిత కాలాలు, వంధ్యత్వం తక్కువ సెక్స్ డ్రైవ్ కండరాల నొప్పి, కీళ్ల నొప్పులు, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ లేదా స్నాయువు చల్లని చేతులు మరియు కాళ్ళు పొడి లేదా పగుళ్లు చర్మం, పెళుసైన గోర్లు మరియు అధిక జుట్టు రాలడం మలబద్ధకం పేలవమైన ఏకాగ్రత లేదా జ్ఞాపకశక్తి తక్కువ మెడ వాపు, గురక లేదా గొంతు వాయిస్ థైరాయిడ్ రుగ్మతలకు కారణాలు మీ రక్తంలో థైరాయిడ్ హార్మోన్ల స్థాయిలను పరీక్షించడం ద్వారా హైపర్ థైరాయిడిజం మరియు హైపోథైరాయిడిజం నిర్ధారణ అవుతుంది. థైరాయిడ్ ద్వారా స్రవించే హార్మోన్లను కొలుస్తారు, అలాగే థైరాయిడ్-స్టిమ్యులేటింగ్ హార్మోన్ (టిఎస్హెచ్), పిట్యూటరీ గ్రంథి విడుదల చేసే రసాయనం, థైరాయిడ్‌లో హార్మోన్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. హైపర్ థైరాయిడిజం అన్ని రకాల హైపర్ థైరాయిడిజం థైరాయిడ్ హార్మోన్ల అధిక ఉత్పత్తి కారణంగా ఉంది, అయినప్పటికీ ఈ పరిస్థితికి అనేక కారణాలు ఉన్నాయి: టాక్సిక్ అడెనోమాస్ సబ్-అక్యూట్ థైరాయిడిటిస్ అధిక అయోడిన్ వినియోగం హైపోథైరాయిడిజం హైపోథైరాయిడిజం యొక్క కారణాలు: హాషిమోటో యొక్క థైరాయిడిటిస్ థైరాయిడ్ గ్రంథిని తొలగించడం అయోడైడ్ అధిక మొత్తంలో బహిర్గతం లిథియం ఎక్కువ కాలం చికిత్స చేయకపోతే, హైపోథైరాయిడిజం మైక్సెడెమా కోమాకు కారణమవుతుంది, ఇది అరుదైన కానీ ప్రాణాంతక స్థితి, దీనికి తక్షణ హార్మోన్ చికిత్స అవసరం. థైరాయిడ్ రుగ్మతలకు యోగా థెరపీ మీ థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని యోగాసనాలు క్రింద ఉన్నాయి. ప్రతి భంగిమ / ఆసనాన్ని 10 సెకన్ల పాటు ప్రాక్టీస్ చేయండి మరియు 5 సెట్లను పునరావృతం చేయండి. ఉష్ట్రసనా థైరాయిడ్ రుగ్మతలకు ఉష్ట్రసనా భంగిమ యొక్క నిర్మాణం: యోగా చాప మీద మోకాలి మరియు పండ్లు మీద చేతులు ఉంచండి. అదే సమయంలో, చేతులు నిటారుగా ఉండే వరకు మీ వెనుకభాగాన్ని వంపు మరియు అరచేతులను మీ కాళ్ళపైకి జారండి. మీ మెడను వక్రీకరించవద్దు లేదా వంచుకోవద్దు కానీ తటస్థ స్థితిలో ఉంచండి. ఈ భంగిమలో కొన్ని శ్వాసల కోసం ఉండండి. ఊపిరి పీల్చుకోండి మరియు నెమ్మదిగా ప్రారంభ భంగిమకు తిరిగి రండి. మీ చేతులను ఉపసంహరించుకోండి మరియు మీరు నిటారుగా ఉన్నప్పుడు వాటిని మీ తుంటికి తీసుకురండి. లాభాలు ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరం ముందు భాగంలో విస్తరించి తెరుస్తుంది. ఇది వెనుక మరియు భుజాలను కూడా బలపరుస్తుంది. ఇది తక్కువ వెన్నునొప్పి శరీరాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది వెన్నెముక యొక్క వశ్యతను మెరుగుపరుస్తుంది మరియు భంగిమను కూడా మెరుగుపరుస్తుంది. ఇది రుతు అసౌకర్యాన్ని అధిగమించడానికి సహాయపడుతుంది. హలాసనా థైరాయిడ్ వ్యాధికి హలాసనా భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోండి. మీ అరచేతులను మీ శరీరం పక్కన నేలపై ఉంచండి. మీ ఉదర కండరాలను ఉపయోగించి, మీ కాళ్ళను 90 డిగ్రీల పైకి ఎత్తండి. మీ అరచేతులను నేలమీద గట్టిగా నొక్కండి మరియు మీ కాళ్ళు మీ తల వెనుకకు పడటానికి అనుమతించండి. మీ కాలి వెనుక అంతస్తును తాకేలా చేయడానికి మీ మధ్య మరియు దిగువ వెనుకభాగాన్ని నేల నుండి ఎత్తడానికి అనుమతించండి. అరచేతులు నేలపై చదునుగా ఉంటాయి, కాని ఒకరు మోచేయి వద్ద చేతులు వంచి, అరచేతులతో వెనుకకు మద్దతు ఇస్తారు. ఆసనాన్ని కొద్దిసేపు చేయండి. లాభాలు ఇది మలబద్ధకం మరియు కడుపు రుగ్మతలను తొలగిస్తుంది. శరీర కొవ్వును తగ్గించడానికి హలసానా సహాయపడుతుంది. థైరాయిడ్, కిడ్నీ, ప్లీహము మరియు ప్యాంక్రియాస్ వంటి అవయవాలు ప్రేరేపించబడతాయి. ఇది అధిక రక్తపోటును సాధారణీకరిస్తుంది. రుతు రుగ్మతలతో బాధపడుతున్న మహిళలకు ఇది సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది, అందువల్ల ఈ భంగిమను క్రమం తప్పకుండా అభ్యసిస్తున్న విద్యార్థి తన విద్యా పనితీరులో ఎంతో ప్రయోజనం పొందుతాడు. రివర్స్ రక్త ప్రవాహం చర్మాన్ని పోషకంగా మరియు యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. కండరాల ఫైబర్స్ మరియు గర్భాశయ వెన్నుపూస, థొరాసిక్ వెన్నుపూస మరియు వెనుక భాగంలో కటి వెన్నుపూస బలోపేతం అవుతాయి. ఇది మీ వెనుకభాగాన్ని సరళంగా మరియు బలంగా ఉంచడానికి సహాయపడుతుంది. సలహా : లుంబగో, మెడ నొప్పి, స్పాండిలైటిస్ మరియు అధిక రక్తపోటు ఉన్నవారు ఈ భంగిమను పాటించకూడదు. సర్వంగాసన థైరాయిడ్ సమస్యలను నయం చేయడానికి సర్వంగాసన భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోవడం ద్వారా ప్రారంభించండి. మీ చేతులు మీ శరీరం పక్కన ఉంచండి. మీ కాళ్ళను నేల నుండి శాంతముగా ఎత్తండి మరియు ఆకాశానికి ఎదురుగా ఉన్న అడుగులతో నేలకి లంబంగా ఉంచండి. నెమ్మదిగా మీ కటిని ఎత్తండి మరియు నేల నుండి వెనుకకు. మీ ముంజేతులను నేల నుండి తీసుకురండి మరియు మద్దతు కోసం మీ అరచేతులను మీ వెనుక భాగంలో ఉంచండి. మీ భుజం, మొండెం, కటి, కాళ్ళు మరియు కాళ్ళ మధ్య సరళ రేఖను సాధించడానికి ప్రయత్నించండి. మీ గడ్డం మీ ఛాతీతో తాకడానికి ప్రయత్నించండి మరియు మీ చూపులను మీ పాదాలపై కేంద్రీకరించండి. లాభాలు సర్వంగాసన సిర్సాసన యొక్క అనేక ప్రయోజనాలను అందిస్తుంది మరియు ప్రదర్శించడం సులభం. స్టేజ్ 1 మరియు స్టేజ్ 2 థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారికి ఈ ఆసనం మంచిది. ఇది కోర్ బలాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. ఇది సమతుల్య భావాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రివర్స్ రక్త ప్రవాహానికి సహాయపడుతుంది, తద్వారా ముఖానికి మెరుగైన రక్త సరఫరా మరియు చర్మాన్ని పోషించడం మరియు శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. ఇది మెడ, భుజం మరియు వెనుకకు బలం మరియు వశ్యతను ఇస్తుంది. సలహా : మణికట్టు, మెడ లేదా భుజం సమస్య ఉన్న అభ్యాసకులు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. మహిళలు రుతుస్రావం లేదా గర్భధారణ సమయంలో ఈ ఆసనం చేయకుండా ఉండాలి. విస్తరించిన థైరాయిడ్, కాలేయం లేదా ప్లీహము, గర్భాశయ స్పాండిలైటిస్, స్లిప్డ్ డిస్క్ మరియు అధిక రక్తపోటు లేదా ఇతర గుండె జబ్బులతో బాధపడుతున్న ప్రాక్టీషనర్లు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. వివిధ సాగతీత, మెలితిప్పిన మరియు కుదించే యోగా ఆసనాలు థైరాయిడ్ గ్రంధిని ఉత్తేజపరుస్తాయి మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను అభివృద్ధి చేసే థైరాక్సిన్ను విడుదల చేయమని శరీరానికి చెబుతాయి. యోగా ఆసనాలు మంచి ఆరోగ్యం కోసం తక్కువ వ్యాయామం. అయితే, మీరు ఏదైనా యోగా కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు వైద్యుడిని సంప్రదించాలి.





# ఈ ప్రయోజనాలు తెలిస్తే మీరు రోజుకో గుడ్డు తినకుండా ఉండరు..

మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలుంటాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజానాలున్న పోషకాలుంటే, మరికొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందాం..

**గుడ్డుతో లాభాలివే..**

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్, కాల్షియం, ఐరన్, విటమిన్, విటమిన్-6, విటమిన్-12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే అంతే స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.
2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
3. కోడిగుడ్డులోని ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.
4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము క్యాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.
5. జుట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్-%ూ% కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.
6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.
7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. అంతేగాక గుండె రక్తనాళాలకు కూడా కోడిగుడ్డుతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.




# టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే కలిగే లాభాలివే..!



చాయ్ ప్రియులు సాధారణంగా రోజుకు 5 కప్పుల కన్నా ఎక్కువగానే చాయ్ తాగుతుంటారు. అయితే చాయ్ తాగినప్పుడల్లా అందులో ఉండే చక్కెర శరీరంలోకి వెళ్లి అధికంగా క్యాలరీలు చేరేలా చేస్తుంది. దీంతో బరువు అధికంగా పెరుగుతారు. అయితే టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే అధిక బరువు ముప్పు నుంచి తప్పించుకోవడంతోపాటు పలు ఆరోగ్యకర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. మలబద్దకంతో బాధపడేవారికి బెల్లం ఎంతో మేలు చేస్తుంది. టీలో బెల్లంను చేర్చడం వల్ల జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. జీర్ణ ప్రక్రియ వేగంగా జరుగుతుంది. బెల్లంలో ఉండే ఐరన్‌తో రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. దీంతోపాటు శరీరంలోని అవయవాలకు రక్త సరఫరా పెరుగుతుంది. టీలో బెల్లంతోపాటు కొద్దిగా అల్లంను కూడా చేర్చుకుంటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు, అలర్జీలు తగ్గుతాయి. బెల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్ చేసే నష్టాన్ని తగ్గిస్తాయి.

# వర్షాకాలంలో మొక్కజొన్నతో ఆరోగ్యానికి మేలు

ఎంజాయ్ చేయడం ఎవరికి మాత్రం ఇష్టముండదో చెప్పండి..రెయినీ సీజన్‌లో అన్ని వయసుల వారు అమితంగా ఇష్టపడే పాపులర్ స్ట్రీట్‌ఫుడ్ మొక్కజొన్న అనే అందరూ చెప్పేస్తారు. వర్షాకాలంలో వేడివేడిగా మొక్కజొన్నను (%ఎముశ్రీష్ట్రఎ ూఝుఎవ%) ఎంజాయ్ చేయడం ఎవరికి మాత్రం ఇష్టముండదో చెప్పండి..రెయినీ సీజన్‌లో అన్ని వయసుల వారు అమితంగా ఇష్టపడే పాపులర్ స్ట్రీట్‌ఫుడ్ మొక్కజొన్న అనే అందరూ చెప్పేస్తారు. కార్న్‌ను ఉడకబెట్టి లేదా మంటపై వేడి చేసి తినడం ఈ సీజన్‌లో అన్ని చోట్లా చూస్తుంటాం. %వర్షాకాలంలో ఎంతో టేస్టీగా ఉండటమే కాదు మొక్కజొన్నలో అత్యవసర పోషకాలు మెండుగా ఉన్నాయన్నది నిపుణుల మాట. వర్షాకాలంలోనే పండించే మొక్కజొన్న స్థానికంగా లభ్యమవడం ఈ సీజన్‌లో శరీరాన్ని వేడిగా ఉంచడంలో కూడా తోడ్పడుతుంది. మొక్కజొన్నను ప్రిపేర్ చేయడం కూడా ఎంతో ఈజీ. ఈ టేస్టీ డిష్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ, మెగ్నీషియం వంటి అత్యవసర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తక్కువ కొవ్వు ఉండటంతో పాటు కడుపు నిండిన భావన కలిగించే కార్న్ అన్నింటికంటే మెరుగైన స్నాక్‌గా ఈ సీజన్‌లో ఎంపిక చేసుకోవచ్చు.




# యాలకులతో ఎన్ని లాభాలో..!



హైదరాబాద్ :యాలకులు మన ఆహారానికి మంచి సువాసన అందించడంతో పాటు.. జీర్ణ శక్తి పెంచేందుకు సహాయపడతాయి. సహజంగా శరీరానికి చలువ చేసే గుణం వీటికి ఉంటుంది. అందుకనే.. మసాల దినులతో పాటు వీటిని రకరకాల వంటల్లో ఉపయోగిస్తారు. సేమియా, పరమాన్నం లాంటి వాటిల్లో కూడా యాలకుల పొడి వేస్తుండటం అనాదిగా వస్తుంది. అయితే యాలకులతో ఎన్నోఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవి... -యాలకుల గింజలలో టర్పనైన్, లిమొనెన్, టెర్పినోల్ లాంటి రసాయనాలు ఉంటాయి. వీటిని సంప్రదాయ వైద్యంలో అనేక రుగ్మతలకు మందుగా వాడతారు. -అజీర్తి, మలబద్దకం, అల్సర్, ఆస్థమా, జలుబు, సైనస్ మొదలైన వ్యాధుల్లోను, తలనొప్పిలతో పాటు నోటి దుర్వాసన మొదలైన వాటి చికిత్సలో యాలకుడ పొడిని వాడతారు.ఈ మధ్య కాలంలో చాలా మంది హార్మోనల్ ఇంబ్యాలెన్స్, ఆకలి కాకపోవడం, అధికంగా దాహం వేయడం లాంటి సమస్యలతో బాధపడుతున్నారు. వీటన్నింటికి ఇలాచీ టీ తో చెక్ పెట్టొచ్చట. అదెలాగో చూద్దాం.. చాలా మందిలో హార్మోన్ల అసమతుల్యత ఉంటుంది. జన్యుపరమైన కారణాలు లేక ఒత్తిడి లాంటి ఇతర కారణాల వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. అలసట, ఆందోళన, సంతానలేమి, అధిక బరువు లాంటివి హార్మోనల్ ఇంబ్యాలెన్స్ లక్షణాలు. వీటన్నింటినీ దూరం చేసేందుకు ఇలాచీ టీ బాగా ఉపయోగపడుతుంది.